# జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక








సంపుటి :12 సంచిక :304 శుక్రవారం 3-7-2026 పేజీలు:8 వెల:3

https://www.epaperjournalistdiary.com/


## దేశవ్యాప్తంగా వర్షాలు



- రుద్రప్రయాగలో హై అలర్ట్
- ముంబయి అతలాకుతలం
- ఢిల్లీలోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు
- 2021 తర్వాత ఇదే తొలిసారి
- స్థానిక రైళ్ల రాకపోకలకు అంతరాయం
- వర్షాలు కారణంగా హిమాచల్‌లో ఆరుగురు మృతి

2

## కీవ్ పై రష్యా భీకర దాడులు

- క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడిన మాస్కో
- 18 మంది మృతి... 90 మందికి పైగా గాయాలు
- సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని జెలెన్‌స్కీ ముందస్తు హెచ్చరిక
- ఉక్రెయిన్ దాడులకు ప్రతీకారంగానే చర్యలని రష్యా వెల్లడి
- జనావాసాలు, చిన్నారులనే లక్ష్యంగా చేసిందని ఉక్రెయిన్ తీవ్ర ఆగ్రహం



2



## రైతు భరోసా నిధులు విడుదల

- మూడో విడతలో మరో రూ.1330.32 కోట్లు
- ఇప్పటివరకూ 61.35 లక్షల రైతుల ఖాతాల్లో రూ.5402.37 కోట్లు జమ
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్ జూలై 02 (జర్నలిస్ట్ డైరీ) : రాష్ట్ర ప్రభుత్వం రైతులకిచ్చిన హామీ మేరకు రైతుభరోసా పథకం కింద మూడో విడతలో మూడు నుంచి నాలుగెకరాల వరకు సాగుభూమి కలిగిన రైతుల ఖాతాల్లో రూ. 1330.32 కోట్లను నేరుగా జమ చేసినట్లు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఈ విడతలో 6.39 లక్షల మంది రైతులు, 22.17 లక్షల ఎకరాల సాగుభూమికి సంబంధించిన రైతుభరోసా సాయాన్ని పొందారని తెలిపారు. బుధవారం ఈ మేరకు మంత్రి తుమ్మల ఒక ప్రకటన విడుదల చేశారు. మొదటి రెండు దశల్లో మూడెకరాల వరకు భూమి కలిగిన రైతులకు నిధులు విడుదల చేశామనీ,

-మిగతా 2 లో

## వీబీ గ్రామ్‌జీలో
# చేరుతున్నాం


### అభ్యంతరాలపై సుప్రీంకు వెళ్తాం

- స్కూళ్లు, జూనియర్ కాలేజీల్లో బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజనం
- టీచర్లు, సిబ్బందికి కూడా అక్కడే భోజనాలు
- కొత్త సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో 6,278 పోస్టులకు ఆమోదం
- 'మూసీ' ఫేజ్‘1కు త్వరలో టెండర్లు.. దానికోసం
- రూ.7345 కోట్లకు పరిపాలనా అనుమతులు
- గోదాములు, 'జవహర్ నవోదయ' కోసం భూముల కేటాయింపులు
- సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయాలు

హైదరాబాద్ జూలై 02 (జర్నలిస్ట్ డైరీ) : కేంద్ర ప్రభుత్వం ఈనెల 1 నుంచి అమల్లోకి తెచ్చిన 'వికసిత భారత్‘గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ (వీబీ గ్రామ్‌జీ) పథకాన్ని రాష్ట్రంలో అమలు చేసేందుకు ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేసింది. అదే సమయంలో దీనిలోని అభ్యంతరకర అంశాలపై అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్లాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారంనాడిక్కడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో మంత్రివర్గ సమావేశం జరిగింది. సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంత్రులు దనసరి అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ శంకర్‌నాయక్‌తో కలిసి మీడియా సమావేశంలో మంత్రివర్గ నిర్ణయాలను వెల్లడించారు.

-మిగతా 2 లో






## ప్రధాని మోదీ ధృతరాష్ట్రుడిలా
# ఉండిపోయారు

- రామాలయ విరాళాల దుర్వినియోగం కేసులో ప్రధాని మోదీని ప్రశ్నించిన కేజ్రీవాల్
- అసలు నిందితులను కాపాడుతున్నారని కేంద్రంపై ఆప్ అధినేత ఆరోపణ
- అయోధ్యలో ఫైజాబాద్ బార్ అసోసియేషన్ న్యాయవాదుల నిరసన ర్యాలీ
- అరెస్ట్ అయిన వారు పావులు మాత్రమే : కేజ్రీవాల్

న్యూఢిల్లీ
అయోధ్య ఆలయ విరాళాల దుర్వినియోగం కేసు రాజకీయంగా మరింత వేడెక్కింది. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ గురువారం ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ వ్యవహారంలో ప్రధాని ధృతరాష్ట్రుడిలా వ్యవహరిస్తున్నారని, మొత్తం పరిణామాలను చూస్తే కేసును అణచివేసేందుకు అన్ని ప్రయత్నాలు జరిగాయని ఆరోపించారు. ఈ కేసులో అరెస్ట్ అయిన ఎనిమిది మంది అసలు నిందితులు కాదని, వారు కేవలం 'పావులు' మాత్రమేనని ఆరోపించారు. అసలు బాధ్యులను కాపాడుతున్నది ఎవరని ప్రశ్నిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఈ కేసులో రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ తో పాటు మరో ఇద్దరు ట్రస్ట్ సభ్యులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరుతూ ఫైజాబాద్ బార్ అసోసియేషన్ కు

-మిగతా 2 లో





## ఏఐ ఆధారిత
# తీర్పుల రద్దు!

- నిపుణుల కమిటీ ఏర్పాటుకు సుప్రీంకోర్టు ఆదేశం
- న్యాయ నిర్ణయ ప్రక్రియలో ఏఐ ప్రభావంపై పరిశీలన

న్యూఢిల్లీ,
న్యాయనిర్ణయ ప్రక్రియలో కృత్రిమే మేధ (ఏఐ) ప్రభావాన్ని పరిశీలించేందుకు ఓ నిపుణుల కమిటీని ఏర్పాటుచేయాలని సుప్రీంకోర్టు బార్ కౌన్సిల్‌ను ఆదేశించింది. పలు ట్రిబ్యునళ్లు ఏఐ సృష్టించిన కల్పితమైన తీర్పులపై ఆధారపడ్డాయని కనుగొన్న తరువాత సర్వోన్నత న్యాయస్థానం ఈ నిర్ణయం తీసుకుంది. కృత్రిమ మేధపై ఆధారపడి నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్టీ), నేషనల్ కంపెనీ లా అప్పిలేట్ ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌ఏటీ) జారీచేసిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు రద్దుచేసింది. ఈ రెండు ట్రిబ్యునళ్లు ఓ దివాలా కేసుకు సంబంధించి నిర్ణయం తీసుకొనేటప్పుడు ఏఐ సృష్టించిన 'కల్పితమైన'

-మిగతా 2 లో



## భారత్, జపాన్ బంధం మరింత బలోపేతం

- ఇండో పసిఫిక్‌లో శాంతి, భద్రతే ఉమ్మడి లక్ష్యం
- భారత్- జపాన్ వార్షిక సదస్సులో కీలక ఒప్పందాలు
- స్వేచ్ఛాయుత, శాంతియుత ఇండో-పసిఫిక్కు ఉమ్మడి కట్టుబాటు
- ఖనిజాలు, బ్యాటరీలు, ఔషధాలు, బయోగాస్ రంగాల్లో సహకారం
- భారత్‌లో పర్యటిస్తున్న జపాన్ ప్రధాని

న్యూఢిల్లీ జూలై 02 (జర్నలిస్ట్ డైరీ) : భారత్, జపాన్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కీలక అడుగులు పడ్డాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు మూడు రోజుల అధికారిక పర్యటన కోసం భారత్ వచ్చిన జపాన్ ప్రధాని సనాయే తకాయిచి గురువారం ఢిల్లీలో ప్రధాని మోదీతో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు.

-మిగతా 2 లో

# కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్

### సవాళ్లు-ప్రతిసవాళ్లతో హైదరాబాద్‌లో హైటెన్షన్


- గన్‌పార్క్, తెలంగాణ భవన్ వద్ద రాజకీయ ఉద్రిక్తత
- హరీశ్‌రావు, కేటీఆర్‌లను అడ్డుకున్న పోలీసులు.. అరెస్టులు
- అప్పులు, గురుకుల టెండర్లపై కాంగ్రెస్--బీఆర్ఎస్ పరస్పర ఆరోపణలు
- అసెంబ్లీలోనే చర్చకు సిద్ధమని ఇరు పక్షాల సవాళ్లు

హైదరాబాద్ జూలై 02 (జర్నలిస్ట్ డైరీ) : రాష్ట్రంలో రాజకీయం వేడెక్కింది. అధికార, ప్రతిపక్ష నేతల సవాళ్లు, ప్రతిసవాళ్లతో హైదరాబాద్ నగరం అట్టుడికింది. నాయకుల మధ్య మాటల యుద్ధం నేపథ్యంలో గురువారం హైటెన్షన్ వాతావరణం నెలకొంది. రాష్ట్ర అప్పు, గురుకుల విద్యాసంస్థల టెండర్లలో అవినీతి అంశాలపై కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య మాటలు తీవ్ర దుమారం రేపాయి. రైతాంగానికి ప్రభుత్వం చేసిన సంక్షే?మంపై చర్చకు సిద్ధమా? అని సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరిన విషయం తెలిసిందే.ఆ సవాల్‌ను బీఆర్ఎస్ వర్కింగ్

-మిగతా 2 లో





## ప్రయోగానికి విక్రమ్-1 రాకెట్ సిద్ధం..

- చరిత్ర సృష్టించనున్న హైదరాబాదీ స్టార్టప్
- జులై 12 నుంచి ఆగస్టు 4 మధ్య తొలి పరీక్షా ప్రయోగానికి అవకాశం
- దేశంలోనే తొలి ప్రైవేటు ఆర్బిటల్ రాకెట్‌గా 'విక్రమ్-1'కు గుర్తింపు
- 350 కిలోల పేలోడ్‌ను తక్కువ భూకక్ష్యలోకి మోసుకెళ్లే సామర్థ్యం
- భారత అంతరిక్ష రంగంలో మరో మైలురాయిగా నిలవనున్న స్కైరూట్ ఏరోస్పేస్

హైదరాబాద్:
భారతీ అంతరిక్ష రంగంలో.. హైదరాబాద్ కంపెనీ కొత్త పుంతలు తొక్కనున్నది. నగరానికి చెందిన స్కైరూట్ ఏరోస్పేస్ కంపెనీ రూపొందించిన విక్రమ్-1 రాకెట్ త్వరలో నింగికి ఎగరనున్నది. తొలిసారి దేశంలో ఓ ప్రైవేటు కంపెనీ.. ఆర్బిటాల్ క్లాస్ రాకెట్‌ను డెవలప్ చేసింది. విక్రమ్-1 రాకెట్ టెస్ట్ ఫ్లయిట్‌కు మిషన్ ఆగమన్ అని పేరు పెట్టారు. ప్రస్తుతం శ్రీహరి కోటలోని సతీశ్ ధావన్ సెంటర్‌లో ఉన్న ఫస్ట్ లాంచ్ ప్యాడ్‌లో ఆ రాకెట్ సిద్ధంగా ఉన్నది.జూలై 12 నుంచి ఆగస్టు 4వ తేదీ మధ్య ఈ రాకెట్‌ను ప్రయోగించే అవకాశాలు ఉన్నాయి. గతంలో భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థలో పనిచేసిన ఇంజినీర్లు ఈ స్కైరూట్ కంపెనీని స్థాపించారు. రాకెట్ ల్యాబ్ కంపెనీ తరహాలో స్కైరూట్ చిన్న తరహా రాకెట్లను నిర్మిస్తున్నది.ఏడంతస్తుల ఎత్తు ఉండే విక్రమ్-1 రాకెట్‌ను మల్టీస్టేజ్ లాంచ్ వెహికిల్‌గా రూపొందించారు. దిగువ భూ-కక్ష్యలోకి సుమారు 350 కిలోగ్రాముల పేలోడ్‌ను ఈ రాకెట్ మోసుకెళ్తుంది. భారత్‌కు చెందిన బిలియన్ డాలర్ల స్పేస్ స్టార్టప్‌గా స్కైరూట్ నమోదు అయ్యింది.



## కాంగ్రెస్ సర్కార్‌కు..
# కౌంట్‌డౌన్ స్టార్ట్

- ఉద్యమకారులపై విచక్షణారహితంగా లాఠీఛార్జ్ హామీలు అమలు చేయాలంటే దాడులా
- బోడుప్పల్‌లో కవిత ధర్నా
- అరెస్ట్ చేసిన పోలీసులు

హైదరాబాద్, జూలై 02 (జర్నలిస్ట్ డైరీ) : ఉప్పల్‌లో తెలంగాణ ఉద్యమకారులు, మహిళల రక్తం చిందించింది తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత అన్నారు. మహిళలు, తెలంగాణ ఉద్యమకారులపై పోలీసులు విచక్షణారహితంగా లాఠీఛార్జ్ చేశారని మండిపడ్డారు. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని బోడుప్పల్‌లో తెలంగాణ ఉద్యమకారులతో కలసి గురువారం భూ పోరాటానికి టీఆర్ఎస్ సిద్ధమైంది. ఇందులో భాగంగా బోడుప్పల్ చేరుకుని భూ పోరాటం చేస్తున్న కవితను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులతో టీఆర్ఎస్ కార్యకర్తలు వాగ్వాదానికి దిగారు. తోపులాట చోటు చేసుకోవడంతో కవితతో పాటు టీఆర్ఎస్ శ్రేణులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

-మిగతా 2 లో

# దేశవ్యాప్తంగా వర్షాలు

- రుద్రప్రయాగలో హై అలర్ట్
- ముంబయి అతలాకుతలం
- ఢిల్లీలోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు
- 2021 తర్వాత ఇదే తొలిసారి
- స్థానిక రైళ్ల రాకపోకలకు అంతరాయం
-వర్షాలు కారణంగా హిమాచల్‌లో ఆరుగురు మృతి



**న్యూఢిల్లీ**

దేశంలో నైరుతి రుతుపవనాలు మరింత చురుగ్గా కదులుతున్నాయి. దీని ప్రభావంగా దేశవ్యాప్తంగా వర్షాలు పడుతున్నాయి. గురువారం దేశ రాజధాని ఢిల్లీలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించగా, మరోవైపు ఆర్థిక రాజధాని ముంబయిని భారీ వర్షాలు అతలాకుతలం చేశాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రహదారి, రైల్వే రవాణాపై కూడా ప్రభావం పడింది. అటు ఉత్తరాఖండ్‌లోని రుద్రప్రయాగలో హై అలర్ట్ ప్రకటించారు. హిమాచల్ ప్రదేశ్‌లో వర్షాలకు ఆరుగురు మరణించారు. ఢిల్లీలోకి గురువారం నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది. సాధారణంగా జూన్ 27న రాజధానిని చేరాల్సిన రుతుపవనాలు ఈసారి ఐదు రోజుల ఆలస్యంగా జూలై 3న ప్రవేశించాయని పేర్కొంది. రుతుపవనాల ప్రవేశంతో ఢిల్లీలో రోజంతా మేఘావృత వాతావరణం కొనసాగే అవకాశం ఉందని అంచనా వేసింది. నగరంలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. 2021 తర్వాత జూలై నెలలో రుతుపవనాలు ఢిల్లీలోకి చేరడం ఇదే తొలిసారని ఐఎండీ చెప్పింది. 2021లో జూలై 13న రుతుపవనాలు రాజధానిని తాకాయని తెలిపింది. గత ఐదేళ్లలో 2025లో జూన్ 29, 2024లో జూన్ 28, 2023లో జూన్ 25, 2022లో జూన్ 30న నైరుతి రుతుపవనాలు ఢిల్లీకి చేరినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ఢిల్లీతో పాటు గుజరాత్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, విస్తరించాయని ఐఎండీ తెలిపింది.

## ప్రధాని మోదీ ధృతరాష్ట్రుడిలా ఉండిపోయారు

మొదటి తరువాయి

చెందిన న్యాయవాదులు గురువారం అయోధ్యలో నిరసన చేపట్టారు.

'ప్రధాని అన్నీ తెలుసు'

గురువారం మీడియాతో మాట్లాడిన కేజ్రీవాల్, రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టును ఏర్పాటు చేసింది కేంద్ర ప్రభుత్వమేనని, ట్రస్టు ప్రధానికి సన్నిహితులుగా భావించే వ్యక్తులు ఉన్నారని అన్నారు. ఇంతటి వివాదం జరుగుతున్నా ప్రధానికి తెలియదని చెప్పడం నమ్మశక్యం కాదని విమర్శించారు. ఈ కేసులో అరెస్ట్ అయిన వారు అసలు నిందితులు కాదని, ఈ కేసులో అరెస్ట్ అయిన వారు అసలు నిందితులు కాదని, ప్రభావశీల వ్యక్తులను కాపాడేందుకు వారిని మాత్రమే బలిపశువులుగా చేశారని ఆరోపించారు. ఎవరిని కాపాడుతున్నారు? ఎందుకు కాపాడుతున్నారు? అని ప్రధాని సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

భూ కొనుగోళ్లలో అవకతవకల ఆరోపణ

రామాలయ ట్రస్ట్ భూ కొనుగోళ్లలో భారీ అవకతవకలు జరిగాయని కేజ్రీవాల్ ఆరోపించారు. రూ. 2 కోట్ల విలువైన భూమిని మధ్యవర్తుల ద్వారా కొద్ది నిమిషాల్లోనే ట్రస్టు రూ. 18 కోట్లకు విక్రయించారని, అలాగే రూ. 9 కోట్ల విలువైన మరో భూమిని రూ. 55 కోట్లకు కొనుగోలు చేశారని చెప్పారు. మొత్తంగా రూ. 14 కోట్ల విలువైన భూమిని రూ. 95 కోట్లకు కొనుగోలు చేసినట్లు ఆరోపించారు. ఈ లావాదేవీలకు సంబంధించిన పత్రాలు బహిరంగంగానే అందుబాటులో ఉన్నాయని, అలాంటప్పుడు ప్రధానికి ఈ విషయం తెలియకుండా ఎలా ఉంటుందని ప్రశ్నించారు. విరాళాల లెక్కింపులో జరిగిన అక్రమాలపై నిఘా సంస్థలు పలుమార్లు సమాచారం ఇచ్చినా ప్రధాని స్పందించలేదని ఆరోపించారు. ఆలయంలో జరిగిన ఘటనలు సీసీటీవీ కెమెరాల్లో పలుమార్లు నమోదయ్యాయని, అనంతరం నెలల తరబడి ఉన్న సీసీటీవీ ఫుటేజ్ తొలగించబడిందని కూడా పేర్కొన్నారు. ఎఫ్ఐఆర్ నమోదు కాకముందే ప్రత్యేక దర్యాప్తు బృందం (ఎస్ఐటీ)ని ఏర్పాటు చేశారని ఆరోపించారు.

యోగి ప్రభుత్వంపై విమర్శలు

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పై కేజ్రీవాల్ విమర్శలు గుప్పించారు. తాను బుల్ డోజర్ బాబాగా చెప్పుకునే ముఖ్యమంత్రి ఈ కేసులో మాత్రం ఎందుకు కఠిన చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ట్రస్ట్ మాజీ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ ని రక్షిస్తున్నారని, ఆయన మాట్లాడితే పెద్ద పేర్లు బయటకు వస్తాయనే భయమే దీనికి కారణమని ఆరోపించారు.

పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్త

రామ మందిర విరాళాల దుర్వినియోగం ఆరోపణల వ్యవహారం కొత్త మలుపు తిరిగింది. ఈ కేసులో కీలక సభ్యులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరుతూ ఫైజాబాద్ బార్ అసోసియేషన్ కు చెందిన న్యాయవాదులు గురువారం రామజన్మభూమి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించి పోలీసులకు లిఖితపూర్వక ఫిర్యాదు అందజేశారు. ర్యాలీలో పెద్ద సంఖ్యలో న్యాయవాదులు పాల్గొని ట్రస్ట్ అధికారులపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని నినాదాలు చేశారు. భారీగా తరలివచ్చిన న్యాయవాదులను నియంత్రించడంలో పోలీసులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తోపులాటలో కొందరు న్యాయవాదులకు స్వల్ప గాయాలైనట్లు వారు ఆరోపించారు. అనంతరం పలువురు న్యాయవాదులు పోలీస్ స్టేషన్ లోని స్టేషన్ హౌస్ ఆఫీసర్ కార్యాలయంలోకి వెళ్లి వెంటనే కేసు నమోదు చేయాలని పట్టుబట్టారు. ఫిర్యాదును పరిశీలించి చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హామీ ఇవ్వడంతో పరిస్థితి సద్దుమణిగింది. ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో పోలీసులు ఆలస్యం చేస్తే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని ఫైజాబాద్ బార్ అసోసియేషన్ హెచ్చరించింది. అయితే ఈ తాజా ఫిర్యాదుపై పోలీసులు అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు.

## రైతు భరోసా నిధులు విడుదల

మొదటి తరువాయి

బుధవారం మూడు నుండి నాలుగెకరాల వరకు భూమి కలిగిన రైతులందరికీ రైతుభరోసా సాయం అందించామని తెలిపారు. ఇప్పటివరకు రైతుభరోసా పథకం కింద మొత్తం 61.35 లక్షల మంది రైతులకు, 90.04 లక్షల ఎకరాల సాగుభూమికి సంబంధించి రూ.5402.37 కోట్ల సహాయాన్ని విడుదల చేశామని పేర్కొన్నారు. రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమనీ, అర్హులైన ప్రతి రైతుకు రైతుభరోసా అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ సర్కార్‌కు.. కౌంట్‌డౌన్ స్టార్ట్

మొదటి తరువాయి

అక్కడి నుంచి బొల్లారం పోలీస్ స్టేషన్‌కు తరలించారు.
బొల్లారం పీఎస్ వద్ద టీఆర్ఎస్ చీఫ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను మాత్రమే అడిగాం తప్ప వేరే డిమాండ్లు ఏమీ అడగలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నేటి నుంచి కౌంట్‌డౌన్ స్టార్ట్ అయ్యిందన్నారు. ఉద్యమకారులకు వాళ్లు ఇస్తామన్న 250 గజాల స్థలం ఇవ్వాలని మాత్రమే అడిగామని తెలిపారు. కచ్చితంగా ఉద్యమకారులకు ఇస్తామన్న హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అడిగితే ఉద్యమకారులపై లాఠీఛార్జ్ చేసి రక్తం చిందేలా కొట్టడం అన్యాయమన్నారు. ఉద్యమకారులకు ఇస్తామన్న హామీలను ఈ ప్రభుత్వానికి రోజూ గుర్తు చేస్తూనే ఉంటామని కవిత స్పష్టం చేశారు.

# కీవ్ పై రష్యా భీకర దాడులు

-క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడిన మాస్కో
-18 మంది మృతి... 90 మందికి పైగా గాయాలు
-సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని జెలెన్‌స్కీ ముందస్తు హెచ్చరిక
-ఉక్రెయిన్ దాడులకు ప్రతీకారంగానే చర్యలని రష్యా వెల్లడి
-జనావాసాలు, చిన్నారులనే లక్ష్యంగా చేసిందని ఉక్రెయిన్ తీవ్ర ఆగ్రహం



**కీవ్**

ఉక్రెయిన్ రాజధాని కీవ్‌పై రష్యా బుధవారం రాత్రి క్షిపణులు, డ్రోన్లతో పెద్ద ఎత్తున దాడులు చేసింది. ఈ దాడుల్లో కనీసం 18 మంది ప్రాణాలు కోల్పోయారు. 90 మందికి పైగా గాయపడ్డారు. వారిలో 70 మందికి ఆస్పత్రులలో చికిత్స అందజేస్తున్నారు. మృతుల సంఖ్య మరింత పెరగవచ్చునని అధికారులు భావిస్తున్నారు. రష్యా దాడుల కారణంగా నగరంలోని పలు ప్రాంతాలలో భారీగా మంటలు వ్యాపించాయి. రష్యా క్షిపణులు, డ్రోన్ల శకలాలు అనేక భవనాలపై పడ్డాయి. కీవ్‌లో కొన్ని గంటల పాటు పేలుడు శబ్దాలు వినిపించాయి. డ్రోన్లు, క్రూయిజ్-బాలిస్టిక్ క్షిపణులు రాజధాని వైపు దూసుకువస్తుండడంతో ఉక్రెయిన్ గగనతల రక్షణ వ్యవస్థలు వాటిని అడ్డుకునే ప్రయత్నం చేశాయి. ఓ క్షిపణి నేరుగా భవనంపై పడడంతో ఆరు అంతస్థులు కుప్పకూలాయని నగర మేయర్ విటాలీ క్లిట్కో తెలిపారు. మరో ప్రదేశంలో భవనం శిథిలాల కింద చిక్కుబడిన ప్రజలను బయటికి తీశారు. దాడిలో అంబులెన్స్ స్టేషన్ కూడా దెబ్బతిన్నది. దీనిని అత్యంత భీకర దాడిగా క్లిట్కో అభివర్ణించారు. శుక్రవారాన్ని సంతాప దినంగా ప్రకటించారు.

ముందుగానే హెచ్చరించిన అధ్యక్షుడు

గతంలో రష్యా జరిపిన దాడులలో ఇంతకంటే ఎక్కువ ప్రాణనష్టమే జరిగినప్పటికీ తాజా దాడుల్లో పలు ప్రాంతాలను లక్ష్యంగా ఎంచుకుంది. దాడుల నేపథ్యంలో నగర పరిసర ప్రాంతాలలోని ప్రజలను ఖాళీ చేయించారు. రష్యా ప్రయోగించిన క్షిపణులు, డ్రోన్లు అనేక భవనాలను తాకడమే దీనికి కారణం. ఉక్రెయిన్ రాజధానిపై రష్యా తరచుగా క్షిపణి, డ్రోన్ దాడులు జరుపుతూనే ఉంది. భారీ దాడికి మాస్కో సిద్ధపడుతోందంటూ కొద్ది రోజులుగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. బుధవారం రాత్రి దాడులు జరగవచ్చునని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ముందుగానే ప్రజలను హెచ్చరించారు. 'ప్రజలందరినీ మరింత అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నాను. మీరు, మీ చిన్నారులు జాగ్రత్త. సురక్షిత ప్రాంతాలలో ఉండండి. అది చాలా ముఖ్యం' అని ఆయన డబ్లిన్ పర్యటనలో ప్రజలకు సూచించారు. రష్యా దాడులతో భీతిల్లుతున్న రాజధానిలోని వేలాది మంది ప్రజలు మెట్రో స్టేషన్లలో తలదాచుకుంటున్నారు. విదేశీ దౌత్యవేత్తలందరూ నగరాన్ని వీడిపోవాలని మేలోనే రష్యా హెచ్చరికలు జారీ చేసింది. నిర్ణయాత్మక ప్రాంతాలపై దాడులను ఉధృతం చేయాలని భావిస్తున్నట్లు తెలిపింది.

ఉక్రెయిన్ దాడులకు ప్రతిగానే... : రష్యా

ఇంధన కొరతను ఎదుర్కొంటున్న సమయంలో రష్యా ఈ దాడి చేసింది. రష్యాలోని చమురు రిఫైనరీలపై దూర శ్రేణి డ్రోన్ దాడులు చేస్తామని ఉక్రెయిన్ చెబుతూ వస్తోంది. రష్యాలోని అనేక ప్రాంతాలలో పెట్రోల్‌పై రేషన్‌ను అమలు చేస్తున్నారు. ఆక్రమిత క్రిమియాలో రష్యా అధికారులు అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. తమ పౌర మౌలిక సదుపాయాలపై ఉక్రెయిన్ దాడులు చేసినందునే ప్రతి దాడులు జరిపామని రష్యా చెప్పింది. లక్ష్య సాధన కోసం ఉక్రెయిన్‌పై ఒత్తిడి పెంచుతూనే ఉంటామని క్రెమ్లిన్ ప్రతినిధి డ్మిత్రీ పెస్కోవ్ తెలిపారు.

జనావాసాలు, చిన్నారులే రష్యా లక్ష్యం : మండిపడిన ఉక్రెయిన్

జనావాసాలను లక్ష్యంగా చేసుకొని రష్యా దాడులు చేసిందని ఉక్రెయిన్ ఆరోపించింది. ఆక్రమణదారును, దేశాన్ని కాపాడుకుంటున్న వారిని ఒకేలా చూడడం తప్పు అని తెలిపింది. కాగా మృతులలో చిన్నారుల సంఖ్య ఎక్కువగానే ఉన్నదని కైవ్ మిలిటరీ అడ్మినిస్ట్రేషన్ అధిపతి తైమూర్ చెప్పారు. 'శత్రువు ఉద్దేశపూర్వకంగానే జనావాసా లను, చిన్నారులను లక్ష్యంగా చేసుకున్నాడు' అని మండి పడ్డారు. కీవ్ కు ఆగ్నేయంగా ఉన్న బహుళ అంతస్థుల భవనం లో కొంత భాగం మంటలలో చిక్కుకున్నదని ఆయన అన్నారు.

## వీబీ గ్రామ్‌జీలో చేరుతున్నాం

మొదటి తరువాయి

వీబీ గ్రామ్‌జీ పథకాన్ని వ్యతిరేకిస్తూ ఈ ఏడాది జనవరిలో శాసనసభలో రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి, కేంద్రానికి పంపిందని గుర్తుచేశారు. కానీ కేంద్రం తాము సూచించిన ఎలాంటి సవరణలు చేయకుండా ఒంటెద్దు పోకడతో జులై 1 నుంచి అమల్లోకి తెచ్చిందని విమర్శించారు. ఈ పథకంపై అధ్యయనం చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేశారనీ, దానికి పౌరసరఫరాలశాఖ మంత్రి ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షుడిగా, మంత్రులు దనసరి అనసూయ సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, జీ వివేక్ వెంకటస్వామి సభ్యులుగా ఉన్నారని తెలిపారు ఈ ఉపసంఘం ఇచ్చిన నివేదికపై మంత్రివర్గంలో సుదీర్ఘ చర్చ జరిగిందనీ, అనంతరం అనివార్యంగా ఈ చట్టాన్ని అమలు చేయాలని నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందన్నారు. పేరు మార్పుతో పాటు రాష్ట్రాలను సంప్రదించకుండా కేంద్రం తెచ్చిన ఈ చట్టంలోని నిబంధనలపై మంత్రివర్గం నిరసన తెలిపిందన్నారు. ఈ నిబంధనల వల్ల జరిగే నష్టాన్ని ఎలా భర్తీ చేయాలనే దానిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెడుతున్నదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థిక భారం మోపుతూ ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా ఏకపక్షంగా వీబీ గ్రామ్‌జీ పథకం అమలు చేయాలని నిర్ణయం తీసుకోవడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలోని కేబినెట్ సబ్ కమిటీ తేల్చి చెప్పిందనీ, దానితో పాటు పలు సిఫార్సులు కూడా చేసిందని తెలిపారు. ఈ స్కీంలోకి అనివార్యంగా చేరిన ఇతర రాష్ట్రాలను కూడా పరిగణనలోకి తీసుకుని, 2026 జులై 1 నుంచి రాష్ట్రంలో అమల్లోకి తెస్తూ జారీ చేసిన నోటిఫికేషన్‌కు మంత్రివర్గం ఆమోదం తెలిపిందని వివరించారు. అభ్యంతరాలపై న్యాయపోరాటం కొనసాగిస్తూనే పార్లమెంట్‌లోనూ కేంద్రం తీరును నిలదీయాలని క్యాబినెట్ నిర్ణయించిదని తెలిపారు.

**స్కూళ్లు, జూనియర్ కాలేజీల్లో బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజనం**

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో విద్యార్థులందరికీ అల్పాహారం, పాలు, మధ్యాహ్న భోజనాన్ని అందించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, లెక్చరర్లు, సిబ్బందికి కూడా వీటిని అందిస్తారు. పిల్లలకు నాణ్యమైన పోషకాహారం అందించడం, నిర్వహణలో జవాబుదారీతనం పెంచే ఆలోచనలో భాగంగా రాష్ట్రంలోని దాదాపు లక్షన్నర మంది ఉపాధ్యాయులు, లెక్చరర్లు, సిబ్బందికి కూడా ఈ పథకాన్ని వర్తింపచేస్తున్నామని తెలిపారు.

**6,278 పోస్టులు మంజూరు**

టిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రితో పాటు కొత్తగా అందుబాటులోకి వస్తున్న సనత్‌నగర్, ఎల్బీ నగర్, అల్వాల్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవల కోసం 6,278 పోస్టుల భర్తీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. వీరిలో డాక్టర్లు, వైద్య సిబ్బంది పోస్టులు ఉన్నాయి. వీటిలో 1,494 రెగ్యులర్ పోస్టులు, 549 కాంట్రాక్ట్ బేసిస్ పోస్టులు, 4,235 ఔట్ సోర్సింగ్ పోస్టులకు అనుమతించారు. ఈ ఆస్పత్రులను నిమ్స్ తరహాలో అభివఅద్ధి చేయాలనీ, వైద్య సేవలకు సీఎం రిలీఫ్ ఫండ్, ఎలఓసీలు కూడా ఇవ్వాలని నిర్ణయించారు.

**గోదాంలకు భూములు**

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం బొల్లికుంట గ్రామంలో నిత్యావసర వస్తువుల గోదాముల నిర్మాణానికి 50 ఎకరాలు, రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం కర్కాలపహాడ్ గ్రామంలో 10 ఎకరాలను తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థకు మార్కెట్ రేట్ ప్రకారం కేటాయించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అలాగే జవహర్ నవోదయ విద్యాలయాల కోసం మహబూబ్‌నగర్ జిల్లా పెద్దాయిపల్లి గ్రామంలో 20.18 ఎకరాలు, సూర్యాపేట జిల్లా కోదాడలో 19.12 ఎకరాల ప్రభుత్వ భూమిని క్యాబినెట్ కేటాయించింది. జగిత్యాల జిల్లా చల్‌గల్ గ్రామంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు 5 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని నిర్ణయించారు. దీనితో పాటు పలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల కోసం భూములు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

## భారత్, జపాన్ బంధం మరింత బలోపేతం

మొదటి తరువాయి

అనంతరం ఇరు దేశాల మధ్య పలు కీలక అవగాహన ఒప్పందాలు కుదిరాయి. ఈ సందర్భంగా మాట్లాడిన జపాన్ ప్రధాని, స్వేచ్ఛాయుత, సుసంపన్నమైన, నిబంధనల ఆధారిత ఇండో-పసిఫిక్ ప్రాంత నిర్మాణం భారత్, జపాన్ ఉమ్మడి లక్ష్యమని స్పష్టం చేశారు. ఈరోజు ప్రారంభించిన కార్యక్రమాలు ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం, అభివృద్ధికి దోహదపడతాయని ఆమె పేర్కొన్నారు. ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో భారత్, జపాన్ కూడా ఉన్నాయని సనాయే తకాయిచి అన్నారు. ప్రజాస్వామ్య విలువలు, మార్కెట్ ఆర్థిక వ్యవస్థలను విశ్వసించే దేశాలుగా రెండు దేశాలు కలిసి అనేక కీలక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాయని చెప్పారు. ఈ కార్యక్రమాల ద్వారా ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, భద్రత, ఆర్థిక పురోగతి మరింత బలపడుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రధాని మోదీ తనను "అందమైన చెల్లెలుగా" సంబోధించడం సంతోషంగా అనిపించిందని తకాయిచి వ్యాఖ్యానించారు. భారత్‌తో జపాన్‌కున్న ప్రత్యేక సంబంధాలు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయని చెప్పారు. ఇటీవలి తాము ప్రకటించిన నవీకరించిన "ఫ్రీ అండ్ ఓపెన్ ఇండో-పసిఫిక్" (ఫీన్యా) విధానానికి అనుగుణంగా భారత్‌తో వ్యూహాత్మక సహకారాన్ని మరింత విస్తరించేందుకు అంగీకరించినట్లు వెల్లడించారు. రక్షణ రంగంలోనూ ఇరు దేశాల మధ్య సహకారం మరింత పెరగనుందని జపాన్ ప్రధాని తెలిపారు.

## ఏఐ ఆధారిత తీర్పుల రద్దు!

మొదటి తరువాయి

తీర్పులపై ఆధారపడ్డాయని వ్యాఖ్యానించింది.న్యాయనిర్ణయ ప్రక్రియ, న్యాయవాదుల వృత్తిలో ఏఐ వినియోగం ద్వారా ఎదురవుతున్న సవాళ్లను పరిశీలించేందుకు ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ అలోక్ అరాధేతో కూడిన ధర్మాసనం బార్ కౌన్సిల్‌కు సూచించింది. న్యాయమూర్తులు, న్యాయవాదులకు కృత్రిమ మేధ సహకారిగా ఉన్నప్పటికీ అది మానవ తార్కిక శక్తికి ప్రత్యామ్నాయం కాబోదని బెంచ్ వ్యాఖ్యానించింది. న్యాయ నిర్ణయ ప్రక్రియ ప్రతి దశలో, పూర్తిగా, మానవ నియంత్రణలోనే ఉండాలని నొక్కిచెప్పింది. ఈ కేసులో ట్రిబ్యునల్.. కృత్రిమ మేధ ద్వారా సృష్టించిన, ఉనికిలో లేని, బోగస్, కల్పిత అంశాలపై ఆధారపడి నిర్ణయం తీసుకున్నదని తెలిపింది.

అందువల్లనే న్యాయప్రక్రియ సమగ్రతను కాపాడేందుకు ఎన్‌సీఎల్‌టీ, ఎన్‌సీఎల్ఏటీ ఇచ్చిన తీర్పులను రద్దు చేస్తున్నామని స్పష్టంచేసింది. కేవలం ఓ తప్పుడు తీర్పును సరిదిద్దడానికే పరిమితం కాకుండా ఏఐ పట్ల న్యాయవ్యవస్థ వైఖరిని నిర్వచించడానికి ఈ కేసు ఒక అవకాశాన్ని కల్పిస్తున్నదని న్యాయమూర్తులు పేర్కొన్నారు.

అంతకుముందు విచారణ సందర్భంగా సీనియర్ న్యాయవాది మాధవీ దివాన్ తన వాదనలు వినిపిస్తూ.. ఈ కేసులో ట్రిబ్యునళ్లు ఆరు తీర్పులపై ఆధారపడ్డాయని, కానీ నిజానికి అవి ఎక్కడా ఉనికిలో లేకపోగా.. న్యాయపరమైన అంశాలకు అవి ఏమాత్రం ఉపయోగపడనివి అని తెలిపారు. ఆ ఆరు తీర్పులను తాము గుర్తింపు పొందిన ఏ డాటాబేస్‌లోనూ కనుగొనలేకపోయామని వెల్లడించారు. దీంతో అవి కల్పితమైనవి లేదా ఏఐ ద్వారా సృష్టించబడిన కల్పిత ఉల్లేఖనలు అని తెలుస్తున్నదని వివరించారు.


## కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్

మొదటి తరువాయి

ప్రెసిడెంట్ కేటీఆర్ స్వీకరించారు. తాను చర్చకు సిద్ధమనీ, స్థలం, తేదీ చెప్పాలని ప్రతి సవాల్ విసిరారు. రాష్ట్ర అప్పు రూ.3.50 లక్ష ల కోట్లని ప్రకటించారు. దీనిపై స్పందించిన మంత్రి జూపల్లి కృష్ణారావు రాష్ట్ర అప్పులపై గణాంకాలతో సహా చెప్పేందుకు బీఆర్ఎస్ కార్యాలయం తెలంగాణ భవన్‌కు గురువారం ఉదయం 11 గంటలకు వస్తానని అన్నారు. ఇంకోవైపు గురుకుల విద్యాసంస్థల టెండర్లలో రూ.రెండు వేల కోట్ల కుంభకోణం జరిగిందంటూ మాజీమంత్రి హరీశ్‌రావు, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు.దీన్ని సవాల్ చేస్తూ మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, అజహరుద్దీన్ గురువారం ఉదయం 10 గంటలకే గన్‌పార్క్ వద్దకు చేరుకున్నారు. ఇదే సమయంలో తెలంగాణ భవన్‌కు కేటీఆర్, హరీశ్‌రావు వచ్చారు. అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ గురుకుల విద్యాసంస్థల టెండర్లలో ఎలాంటి అవినీతి జరగలేదన్నారు. పూర్తి వివరాలతో ఇక్కడికి వచ్చామని చెప్పారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కాకుండా మాజీమంత్రి హరీశ్‌రావు గన్‌పార్క్ వద్దకు రావాలని సవాల్ విసిరారు. ఈ సవాల్‌ను స్వీకరించిన హరీశ్‌రావు గన్‌పార్క్ వద్దకు వచ్చేందుకు యత్నించారు. కారులో కూర్చొగానే పోలీసులు అడ్డుకున్నారు. ఈ సమయంలో తెలంగాణ భవన్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మంత్రులేమో రమ్మంటారు, పోలీసులేమో గన్‌పార్క్ వద్దకు వెళ్లకుండా అడ్డుకున్నారని హరీశ్‌రావు విమర్శించారు. అదే సమయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, అజహరుద్దీన్‌లకు ఆయన ఫోన్ చేశారు. వారు లిఫ్ట్ చేయకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. కారులో వెళ్లేందుకు అనుమతి లేదని పోలీసులు చెప్పడంతో దిగి నడుకుంటూ వెళ్లేందుకు యత్నించారు. దీంతో పోలీసులు హరీశ్‌రావు, ఇతర నాయకులను అడ్డుకుని అరెస్టు చేశారు. కంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. హరీశ్‌రావును మాజీమంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, పి సబితా ఇంద్రారెడ్డి పరామర్శించారు. ఇంకోవైపు మంత్రి జూపల్లి కృష్ణారావు కోసం తెలంగాణ భవన్ వద్ద కేటీఆర్ వేచి చూశారు. అయితే జూపల్లి కృష్ణారావు గన్‌పార్క్ వద్దకు వెళ్లారు. గన్‌పార్క్ వద్దకు రావాలని కేటీఆర్‌కు సవాల్ విసిరారు. ఈ సవాల్‌ను స్వీకరించిన కేటీఆర్ అక్కడికి వెళ్లేందుకు యత్నించారు. దీంతో పోలీసులు ఆయన్ను అడ్డుకున్నారు. నా మాటలకు కట్టుబడి ఉన్నా : జూపల్లికేసీఆర్ హయాంలో రాష్ట్ర అప్పులపై తన మాటలకు కట్టుబడి ఉన్నానని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పు రూ.7.30 లక్ష?ల కోట్లని వివరించారు. ఈ అప్పునకు సంబంధించిన గణాంకాలు తప్పని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని ప్రకటించారు.గురుకుల టెండర్లలో అవినీతి జరగలేదు : అడ్లూరి, పొన్నంగురుకుల విద్యాసంస్థల టెండర్లలో అవినీతి జరగలేదని మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్ అన్నారు. అవినీతి జరిగినట్టు నిరూపిస్తే దేనికైనా రెడీ, అవసరమైతే మంత్రి పదవులకు రాజీనామా చేస్తామని చెప్పారు. నిబంధనల ప్రకారమే టెండర్ల ప్రక్రియను అధికారులు నిర్వహించారని వివరించారు. దీన్ని నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అధికారిక కార్యక్రమాల్లో ఉండగా ఫోన్ కాల్‌కు స్పందించలేదనీ, పిరికివాళ్లమని అనడం హాస్యాస్పదమని చెప్పారు. సీఎంకు దమ్ముంటే అసెంబ్లీ సమావేశాలు పెట్టాలి : కేటీఆర్ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు తొడగొట్టి తోకముడిచారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు కోసం తెలంగాణ భవన్‌లో కుర్చీ వేసి మూడు గంటలు వేచి చూసినా రాకుండా పారిపోయారని విమర్శించారు. తాము గన్‌పార్క్ వెళ్లకుండా పోలీసులతో అడ్డుకుని డ్రామాలు ఆడారని అన్నారు. తమతో చర్చించే దమ్ము వారికి లేదన్నారు. హరీశ్‌రావు, ఇతర నేతల్ని అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సమస్యలపై చర్చించే దమ్ముంటే వెంటనే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలను పెట్టాలని డిమాండ్ చేశారు. డైవర్షన్ పాలిటిక్స్‌ను ప్రజలు సహించబోరని అన్నారు.జూపల్లి రాజీనామా చేయాలి : హరీశ్‌రావుఈ ప్రభుత్వం సవాళ్లు చేసి చివరకు తోకముడిచిందని మాజీమంత్రి హరీశ్‌రావు అన్నారు.

# కుమార్తెపై తండ్రి అత్యాచారం..


**ఇంటికి వచ్చిన భార్య ఇది చూసి షాక్**



**అహ్మదాబాద్ జూలై 02 (జర్నలిస్ట్ డైరీ) :**
దంపతుల మధ్య గొడవ జరుగడంతో భార్య బంధువుల ఇంటికి వెళ్లింది. ఈ నేపథ్యంలో ఇంట్లో ఉన్న 13 ఏళ్ల కుమార్తె నోట్లో గుడ్డలు కుక్కి తండ్రి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఇంటికి తిరిగి వచ్చిన భార్య ఇది చూసి షాక్ అయ్యింది. భర్తపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. గుజరాత్‌లోని వడోదర జిల్లాలో ఈ సంఘటన జరిగింది. జూన్ 28 సాయంత్రం వేళ దేసర్ తాలూకా పరిధిలోని గ్రామంలో నివసిస్తున్న భార్యాభర్తల మధ్య ఇంట్లో గొడవ జరిగింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారకుండా ఉండేందుకు అతడి భార్య సమీపంలోని తన బంధువుల ఇంటికి వెళ్లింది. దంపతుల 13 ఏళ్ల కుమార్తె, 10 ఏళ్ల కుమారుడు ఇంట్లో ఉన్నారు.కాగా, అర్ధరాత్రి సమయంలో ఆ మహిళ తన సోదరితో కలిసి ఇంటికి తిరిగి వచ్చింది. కుమారుడు ఇంట్లో నిద్రిస్తుండగా కుమార్తె నోట్లో గుడ్డలు కుక్కి భర్త లైంగిక దాడికి పాల్పడటాన్ని ఆమె చూసి షాకైంది. భార్య, ఆమె సోదరిని చూసిన భర్త అక్కడి నుంచి పారిపోయాడు. అనంతరం ఆ మహిళ తన కుమార్తె నోట్లో ఉన్న గుడ్డలను బయటకు తీసి జరిగిన విషయం తెలుసుకున్నది. కూతుర్ని ఆమె ఓదార్చింది. ఆ తర్వాత తన బంధువులతో కలిసి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి భర్తపై ఫిర్యాదు చేసింది. దీంతో పోస్కో చట్టంతోపాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

# ఆమె నా అందమైన చెల్లెలు’

**జపాన్ ప్రధానిని మెచ్చుకున్న ప్రధాని మోదీ**



**న్యూఢిల్లీ జూలై 02 (జర్నలిస్ట్ డైరీ) :**
భారత పర్యటన కు వచ్చిన జపాన్ ప్రధాని సనాయె తకాయిచి ని ప్రధాని నరేంద్ర మోదీ సాదరంగా ఆహ్వానించారు. గురువారం ఇరువురు నేతలూ సంయుక్త మీడియా సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెను తన అందమైన చెల్లెలుగా మోదీ అభివర్ణించారు.భారతదేశ వృద్ధి ప్రయాణంలో జపాన్ పాత్ర కీలకమని కొనియాడారు. ఆత్మీయంగా మోదీ పిలిచిన పిలుపుపై తకాయిచి సంతోషం వ్యక్తంచేశారు. రెండు దేశాలు అభివృద్ధి వైపు జరుపుతున్న ప్రయాణంతో తామిద్దరం ఒకే మార్గంలో ఉన్నామని పేర్కొన్నారు. ఈ విషయం తమ సంభాషణల్లో స్పష్టమైందని చెప్పారు.

# మోడీ ప్రభుత్వం దేశానికి, ప్రజలకు ప్రాణాంతకం: కాంగ్రెస్

**న్యూఢిల్లీ జూలై 02 (జర్నలిస్ట్ డైరీ) :**



మోడీ పాలనలో మౌలిక వసతల కల్పనలో అవినీతి రాజ్యమేలుతుందని కాంగ్రెస్ ఆరోపించింది. ఈ మేరకు గురువారం సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఢిల్లీ-డెహ్రాడూన్ ఎక్స్ ప్రెస్ రహదారిపై గుంతలు పడిన ఫొటోలు పోస్టు చేసింది. ఈ రోడ్డు నిర్మాణాల పనులు మోడీ చేతుల మీదగా ఈ ఏడాది ఏప్రిల్ 26న ప్రారంభించారని, కానీ రోడ్డు వేసిన రెండు నెలల్లోనే గుంతలు పడ్డాయని మండిపడింది. ఈ నాసిరకం రోడ్డు నిర్మాణం కోసం రూ.12వేల కోట్ల నిధులు ఖర్చు చేశారని, రహదారి నిర్మాణంలో అవినీతి స్పష్టంగా కనిస్తోందని, ప్రజల సొమ్ము దుర్వినియోగం చేశారని ఆందోళన వ్యక్తం చేసింది.దేశవ్యాప్తంగా మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు క్షీణిస్తున్నాయని, ఇది మొదటి కేసు కాదు, దేశవ్యాప్తంగా వంతెనలు, రోడ్లు, హైవేలు, నీటి ట్యాంకులు, రైల్వే స్టేషన్లు లేదా విమానాశ్రయాల పైకప్పులు ఇలా మౌలిక సదుపాయాలు ప్రతిచోటా కుప్పకూలుతున్నాయని పేర్కొంది. ఈ తరహా అవినీతి సంఘటనలతో మోడి ప్రభుత్వం దేశానికి, ప్రజలకు ప్రాణాంతకం అని కాంగ్రెస్ ఆరోపించింది.

# వజ్రాల వేట.. రైతుకు దొరికిన అరుదైన వజ్రం

**హైదరాబాద్ జూలై 02 (జర్నలిస్ట్ డైరీ) :**



మధ్యప్రదేశ్‌లోని పన్నా జిల్లాలో ఓ ఆదివాసీ రైతుకు అరుదైన వజ్రం దొరికింది. ఏప్రిల్‌లో భూమి లీజుకు తీసుకున్న రాకేశ్, తన బంధువులతో కలిసి వజ్రాల వేట ప్రారంభించగా, రెండు నెలల తర్వాత 11.19 క్యారెట్ల వజ్రం లభించింది. దీని విలువ సుమారు రూ.30 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ఆశ్చర్యకరంగా, ఇదే కుటుంబానికి రెండేళ్ల క్రితం రూ.93 లక్షల విలువైన వజ్రం దొరికింది.

# పాముల్లో కింగ్ కోబ్రా స్పెషల్.. ఎందుకో తెలుసా..?

**న్యూఢిల్లీ-జూలై 02 (జర్నలిస్ట్ డైరీ) :**
ప్రపంచంలోనే అత్యంత పొడవైన విషసర్పంగా కింగ్ కోబ్రా కు పేరుంది. దీన్ని మన తెలుగు రాష్ట్రాల్లో రాచనాగు , గిరి నాగు అని పిలుస్తుంటారు. దీనికి మరో అరుదైన ప్రత్యేకత కూడా ఉంది. సాధారణంగా పాములు గుడ్లు పెట్టిన తర్వాత వాటిని వదిలేసి వెళ్లిపోతాయి. కానీ కింగ్ కోబ్రా మాత్రం తన గుడ్ల కోసం ప్రత్యేకంగా గూడు నిర్మిస్తుంది. వాటి నుంచి పిల్లలు బయటికి వచ్చే వరకు పొదుగుతుంది. ఈ అరుదైన మాతృత్వ లక్షణమే దాన్ని ఇతర పాములన్నింటి కంటే ప్రత్యేకంగా నిలబెడుతుంది.ఆడ కింగ్ కోబ్రా ఎండిన ఆకులు, చిన్న కొమ్మలు, మొక్కల అవశేషాలను తన శరీరంతో ఒకచోటకు చేర్చి గూడు నిర్మిస్తుంది. సాధారణంగా చెట్ల అడుగున లేదా దట్టమైన పొదలు ఉన్న ప్రాంతాలను ఎంచుకుంటుంది. గూడు మధ్యలో గుడ్లు పెట్టేందుకు ప్రత్యేక గది



మాదిరిగా స్థలం తయారు చేస్తుంది. ఒకేసారి 20 నుంచి 40 వరకు గుడ్లు పెడుతుంది. కొన్ని సందర్భాల్లో అంతకంటే ఎక్కువ గుడ్లు కూడా కనిపిస్తాయి. చాలా పాములు గుడ్లు పెట్టిన వెంటనే అక్కడి నుంచి వెళ్లిపోతాయి. కానీ కింగ్ కోబ్రా మాత్రం గూడు పక్కనే ఉండి గుడ్లను కాపాడుతుంది. గూడు కోసం వాడిన ఆకులు కుళ్లే క్రమంలో వేడి ఉత్పత్తి కావడంవల్ల గుడ్లు సహజంగానే వెచ్చగా ఉంటాయి. కొన్ని గూళ్లు 55 సెంటీమీటర్ల ఎత్తు, 1.4 మీటర్ల వెడల్పు వరకు ఉంటాయని వన్యప్రాణి నిపుణులు చెబుతున్నారు. పక్షులు, క్షీరదాలు, కీటకాలు గూళ్లు నిర్మించడం సహజమే. అయితే పాముల్లో ఈ లక్షణం దాదాపు కనిపించదు. కొన్ని సరీసృపాలు గుడ్లను ఇసుకలో లేదా మట్టిలో దాచిపెడతాయి. కానీ కింగ్ కోబ్రా మాత్రం రక్షణ కల్పించేలా గూడు నిర్మించి, పిల్లలు బయటకు వచ్చే వరకు అక్కడే ఉంటుంది. ఈ రెండు లక్షణాలు దానిని అత్యంత బాధ్యతగల తల్లిగా నిలబెడుతున్నాయి. భారత్‌తోపాటు ఆగ్నేయాసియా అడవుల్లో కింగ్ కోబ్రాలు కనిపిస్తాయి. ప్రపంచంలోనే అత్యంత విషపూరిత పాముల్లో కింగ్ కోబ్రా కోటి. ఇవి సాధారణంగా మనుషులకు దూరంగా ఉంటాయి. వాటి విషం ఎంత భయంకరమో, వాటి మాతృత్వం అంతే ఆశ్చర్యకరమని వన్యప్రాణి పరిశోధకులు అంటున్నారు.

# ఉత్తరాఖండ్‌కు ఆరెంజ్ అలర్ట్.

**-కొండచరియలు**
**విరిగిపడి బద్రినాథ్ రోడ్డు బ్లాక్**

**న్యూఢిల్లీ-జూలై 02 (జర్నలిస్ట్ డైరీ) :**
ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయి. ఈ మేరకు కేంద్ర వాతావరణ శాఖ ఉత్తరాఖండ్‌కు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఇప్పటికే అక్కడ భారీ వర్షాలు కురుస్తున్నాయి. డెహ్రాడూన్ సహా అనేక జిల్లాల్లో వర్షాలు అధికంగా పడుతున్నాయి. రాబోయే 48 గంటలపాటు ఇక్కడ భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించిన ఐఎండీ.. ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఇప్పటికే వర్షాల కారణంగా ఉత్తరాఖండ్‌లోని అనేక ప్రాంతాల్లో ట్రాఫిక్ స్తంభించింది.వర్షాల వల్ల కొండ చరియలు విరిగిపడటంతో బద్రినాథ్ హైవేతోపాటు, కేదార్‌నాథ్ మార్గం కూడా నిలిచిపోయింది. చమోలి



జిల్లాలోని కేదార్‌నాథ్ యాత్ర సాగే రుద్రప్రయాగ్ జిల్లాలో ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగుతోంది. యాత్ర సాగే మార్గంలో భారీగా రాళ్లు, వ్యర్థ పదార్థాలు పడిపోయాయి. దీంతో యాత్రకు తాత్కాలికంగా ఇబ్బంది కలుగుతోంది. భక్తులు ఎక్కడికక్కడే నిలిచిపోయారు. ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. యాత్రామార్గంలోని అడ్డంకులను తొలగిస్తూ, రూట్ క్లియర్ చేస్తున్నారు. ఛార్‌ధామ్ యాత్రలో భాగంగా భక్తులు కేదార్‌నాథ్ యాత్ర చేపడుతారు. ఈ మార్గంలో భారీ వర్షాలు, కొండచరియలు విరిగిపడటం వల్ల ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుంది. ఇప్పటికే చమోలి జిల్లాలోని చాలా ప్రాంతాల్లో ట్రాఫిక్ నిలిచిపోయింది. రాబోయే రోజుల్లో ఇంకా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి తాజా పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. విపత్తు నిర్వహణ విషయంలో సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. వేగంగా స్పందించాలని, అన్ని విభాగాలు సహకారం, సమన్వయంతో పని చేయాలని సూచించారు. పర్వత ప్రాంతాల్లో అవసరమైతే ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలన్నారు.

# తమిళనాడులో అన్నాడీఎంకేకు గట్టి ఎదురుదెబ్బ..

**టీవీకేలోకి సీనియర్ నేతలు**

**న్యూఢిల్లీ-జూలై 02 (జర్నలిస్ట్ డైరీ) :**
తమిళనాడు లో అసెంబ్లీ ఎన్నికలు జరిగినప్పటి నుంచి అన్నాడీఎంకే కు దెబ్బమీద దెబ్బ తగులుతూనే ఉంది. పళనిస్వామి నాయకత్వాన్ని వ్యతిరేకిస్తూ పలువురు నేతలు అధికార టీవీకే లో చేరుతున్నారు. తాజాగా ఆ పార్టీకి మరో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. పార్టీకి చెందిన కీలక నేతలు, మాజీ మంత్రులు డాక్టర్ సీ విజయభాస్కర్ , ఎంఆర్ విజయభాస్కర్ అధికార తమిళగ వెట్రి కళగం పార్టీలో చేరారు. వీరితోపాటు సుమారు 15 వేల మంది మద్దతుదారులు కూడా పార్టీ మారడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.చెన్నై సమీపంలోని మామల్లపురంలో గల ఒక ప్రైవేట్ హోటల్‌లో గురువారం ఈ భారీ చేరికల కార్యక్రమం జరిగింది. టీవీకే ప్రధాన కార్యదర్శి ఎన్ ఆనంద్ ఈ




కార్యక్రమానికి నేతృత్వం వహించారు. మంత్రి ఆధవ్ అర్జున కొత్తగా చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అన్నాడీఎంకే నాయకత్వంపై తీవ్ర అసంతృప్తితోనే తాము పార్టీ మారుతున్నట్లు మాజీ మంత్రులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీ విజయభాస్కర్ మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు, తర్వాత కూడా టీవీకేతో పొత్తు పెట్టుకోవాలని తాము పార్టీ అధిష్ఠానానికి పలుమార్లు సూచించినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఎంజీఆర్ సిద్ధాంతాలకు విరుద్ధంగా డీఎంకేతో పొత్తుకు ప్రయత్నిస్తుండటంతో తాము పార్టీలో ఇమడలేకపోయామని తెలిపారు. ప్రజల్లో అపారమైన విశ్వాసం నింపిన విజయ్ నాయకత్వంలోని టీవీకేలో చేరడమే సముచితమైన నిర్ణయమని ఆయన అభిప్రాయపడ్డారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల అనంతరం జరిగిన అతిపెద్ద చేరికల్లో ఇది ఒకటి. ఈ ఇద్దరు మాజీ మంత్రులతోపాటు మరో మాజీ మంత్రి ఎస్ వలర్మతి, ఎంఎస్ఎం ఆనందన్, పలువురు మాజీ ఎమ్మెల్యేలు, 208 మంది యూనియన్ కార్యదర్శులు కూడా టీవీకేలో చేరారు. కరూర్, పుదుక్కోట్టై జిల్లాల నుంచి సుమారు 200 బస్సులు, 600 కార్లలో భారీ సంఖ్యలో మద్దతుదారులు ఈ కార్యక్రమానికి తరలివచ్చారు. ఈ చేరికలు కేవలం ‘ట్రైలర్’ మాత్రమేనని, రాబోయే ఎన్నికల్లో టీవీకే వంద శాతం విజయం సాధిస్తుందని విజయభాస్కర్ ధీమా వ్యక్తంచేశారు.

# బెంగళూరులో దారుణం..

**క్వారీలో రాళ్లుపడి**
**ఏడుగురు కూలీలు దుర్మరణం**

**న్యూఢిల్లీ-జూలై 02 (జర్నలిస్ట్ డైరీ) :**
కర్ణాటకలోని బెంగళూరు పరిధిలో దారుణం జరిగింది. ఒక రాళ్ల క్వారీలో పెద్ద రాళ్లు మీద పడటంతో ఏడుగురు కూలీలు మరణించారు. మరికొందరు గాయపడ్డారు. ఈ ఘటన బెంగళూరు, దక్షిణ తాలూకా, మదపట్టణ వద్ద గురువారం వేకువఝామున జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానికంగా ఉన్న ఒక క్వారీ వద్ద గురువారం ఉదయం ఎప్పట్లాగే పనులు జరుగుతున్నాయి. ఇక్కడ కావేరీ సంస్థకు చెందిన దాదాపు 15-20 మంది కూలీలు పని చేస్తున్నారు. ఈ కూలీలంతా బిహార్‌కు చెందిన వారే. గురువారం ఈ ప్రాంతంలో క్వారీ పనులు జరుగుతున్నాయి. ఈ క్రమంలో కొందరు కూలీలు బండతో నిర్మితమైన చిన్న పర్వతం దిగువ భాగంలో పనులు చేస్తున్నారు. ఈ



పర్వతంపైన హిటాచి మెషీన్‌తో తవ్వకాలు, ఇతర పనులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో పర్వతంపై పెద్ద బండలను మెషీన్‌తో తొలగించేందుకు ప్రయత్నించగా, పైనుంచి ఆ బండలు కింద ఉన్న కార్మికులపై పడ్డాయి. వంద అడుగుల ఎత్తు నుంచి రాళ్లు మీద పడటంతో పర్వతం దిగువ భాగంలో పని చేస్తున్న కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో ఏడుగురు కూలీలు మరణించగా, మరికొందరు గాయపడ్డారు. ప్రమాద స్థలంలో కూలీలపై పెద్దపెద్ద బండరాళ్లు పడి ఉన్నాయి. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు, అధికారులు సహాయక చర్యలు ప్రారంభించారు. గాయపడ్డవారిని స్థానిక ఆస్పత్రులకు తరలించారు. ఈ ప్రాంతం మొత్తాన్ని అధికారుల అధీనంలోకి తీసుకున్నారు. శిథిలాల కింద ఇంకా ఎవరైనా కూలీలు ఉన్నారా అనే కోణంలో వెతుకుతున్నారు. పర్వతంపైన హిటాచీతో పనులు జరగడం.. ఈ పర్వతం దిగువన కూలీలు పనిచేస్తున్న విషయాన్ని పైన ఉన్న హిటాచీ ఆపరేటర్ గుర్తించకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. మృతుల కుటుంబాలను సంప్రదిస్తున్నట్లు అధికారులు తెలిపారు. బిహార్ కూలీలు బెంగళూరు పరిధిలో మరణించడంపై కర్ణాటక సీఎం డీకే శివకుమార్ స్పందించారు. ఈ ప్రమాదంపై విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. క్వారీలలో కూలీలకు యాజమాన్యాలు భద్రత కల్పించాలని సూచించారు. ఈ విషయంలో నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అరేబియా సముద్రంలో హెలికాప్టర్ ఎమర్జెన్సీ ల్యాండింగ్.. ఒకరు గల్లంతు

**హైదరాబాద్ -జూలై 02 (జర్నలిస్ట్ డైరీ) :**
అరేబియా సముద్రంలో గస్తీ నిర్వహిస్తున్న అమెరికాకు చెందిన ఎంహెచ్-60ఎస్ సీహాక్ హెలికాప్టర్ అత్యవసరంగా ల్యాండింగ్ అయింది. ఈ ఘటనలో హెలికాప్టర్‌లోని ఒక సిబ్బంది గల్లంతయ్యారు. అమెరికా నేవీ ఫిఫ్త్ ఫ్లీట్ ఈ విషయాన్ని ధ్రువీకరించింది. గల్లంతైన సిబ్బంది కోసం గాలింపు



చర్యలు చేపట్టినట్లు, అత్యవసర ల్యాండింగ్‌పై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపింది. ఈ హెలికాప్టర్ యూఎస్ఎస్ జార్జ్ హెచ్.డబ్ల్యూ బుష్ విమానవాహక నౌకపై మోహరించి ఉంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, సముద్ర జలాలపై హెలికాప్టర్ ల్యాండింగ్ చాలా ప్రమాదకరం, నీటిలో తల్లకిందులయ్యే ప్రమాదం ఉంది.

# జర్నలిస్టుల హక్కులను హరిస్తున్న ప్రభుత్వాలు
# సరిహద్దులు దాటిన పోలీసుల దౌర్జన్యం

ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం మారొచ్చు, అధికారాలు మారొచ్చు, పోలీసులు ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి దర్యాప్తు కోసం వెళ్లాల్సిన పరిస్థితులు రావొచ్చు. కానీ చట్టం మాత్రం మారదు. రాజ్యాంగం నిర్దేశించిన పరిమితులు, పౌరుల ప్రాథమిక హక్కులు, మానవ గౌరవం ఎప్పటికీ మారకూడదు. ఇటీవలి కాలంలో హైదరాబాద్‌లో తెలంగాణకు చెందిన సీనియర్ జర్నలిస్టు కేవీఆర్‌ను ఆంధ్రప్రదేశ్ పోలీసులు అరెస్టు చేసిన తీరుపై వ్యక్తమవుతున్న తీవ్ర అభ్యంతరాలు ఇదే ప్రశ్నను ముందుకు తెస్తున్నాయి. ముఖ్యంగా అరెస్టు ప్రక్రియలో ఆయన కుటుంబ సభ్యులు ఎదుర్కొన్న పరిస్థితులు, ఆయన భార్య పట్ల పురుష పోలీసులు ప్రవర్తించిన అనుచిత ప్రవర్తనపై ఆరోపణలు రావడం, ఈ వ్యవహారాన్ని కేవలం ఒక క్రిమినల్ కేసు పరిధిలో కాకుండా ప్రజాస్వామ్య హక్కులు, మీడియా స్వేచ్ఛ, మానవ హక్కులు, సమాఖ్య స్ఫూర్తి కోణాల్లో కూడా పరిశీలించాల్సిన అవసరాన్ని సృష్టించాయి.ఏ వ్యక్తి ఎంత తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్నా, అతడిని అరెస్టు చేసే సమయంలో చట్టం నిర్దేశించిన విధి విధానాలు తప్పనిసరిగా పాటించాలి. ప్రత్యేకించి రాత్రివేళల్లో మరో రాష్ట్రంలో అరెస్టు చేయడం, స్థానిక పోలీసులతో సమన్వయం, గుర్తింపు వివరాలు, చట్టపరమైన ప్రక్రియ, కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడం వంటి అంశాలన్నీ అత్యంత కీలకమైనవి. వీటిలో ఏ చిన్న నిర్లక్ష్యం జరిగినా అది ప్రజల్లో అనుమానాలకు, ఆందోళనలకు దారితీస్తుంది. చట్టాన్ని అమలు చేయాల్సిన సంస్థలే చట్టబద్ధతపై ప్రశ్నలు ఎదుర్కొంటే ప్రజల నమ్మకం దెబ్బతింటుంది.

ఈ ఘటనలో అత్యంత తీవ్ర విమర్శలకు గురవుతున్న అంశం కేవీఆర్ భార్యతో పోలీసులు ప్రవర్తించిన తీరుపై వచ్చిన ఆరోపణలే. ఆమె తన భర్తను తీసుకెళ్లవద్దని వేడుకుంటున్న సమయంలో పురుష పోలీసులు బలవంతంగా పక్కకు లాగారని, అక్కడ మహిళా పోలీసులు లేకపోయారని సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియోల ఆధారంగా అనేక జర్నలిస్టు సంఘాలు, పౌరహక్కుల వేదికలు, తెలంగాణ ఉద్యమకారులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఆరోపణలు నిజమైతే అది కేవలం పోలీసు మర్యాదల ఉల్లంఘన మాత్రమే కాదు; మహిళల గౌరవాన్ని కాపాడాల్సిన రాజ్యాంగబద్ధ బాధ్యతను విస్మరించిన చర్యగా కూడా పరిగణించాల్సి ఉంటుంది.భారత న్యాయవ్యవస్థ అనేక తీర్పుల ద్వారా అరెస్టుల విషయంలో స్పష్టమైన మార్గదర్శకాలను నిర్దేశించింది. అరెస్టు అనేది శిక్ష కాదు. అది దర్యాప్తులో భాగమైన ఒక చట్టపరమైన చర్య మాత్రమే. అందువల్ల అరెస్టు చేసే విధానం కూడా చట్టబద్ధంగా, పారదర్శకంగా, గౌరవప్రదంగా ఉండాలని సుప్రీంకోర్టు పలు సందర్భాల్లో స్పష్టం చేసింది. ప్రత్యేకించి మహిళలతో



వ్యవహరించే సమయంలో మహిళా సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని పునరుద్ఘాటించింది. ఈ ప్రమాణాలకు విరుద్ధంగా వ్యవహరించారనే అభిప్రాయం ప్రజల్లో ఏర్పడితే పోలీసు వ్యవస్థ ప్రతిష్ఠే దెబ్బతింటుంది.ఈ సంఘటన తర్వాత మరో యూట్యూబర్ అరెస్టు కూడా జరగడంతో, విమర్శనాత్మక స్వరాలను లక్ష్యంగా చేసుకుంటున్నారనే సందేహాలు మరింత బలపడుతున్నాయి. ప్రభుత్వాలను విమర్శించడం, రాజకీయ నాయకులపై ఘాటైన వ్యాఖ్యలు చేయడం ఎల్లప్పుడూ చట్టపరంగా సమర్థనీయమని చెప్పలేం. ద్వేషప్రచారం, పరువునష్టం, హింసకు ప్రేరేపించే వ్యాఖ్యలు చట్టపరమైన పరిశీలనకు లోబడి ఉంటాయి. అయితే అలాంటి సందర్భాల్లో కూడా చట్టం ప్రతీకార సాధనంగా కాకుండా న్యాయపరమైన సాధనంగా మాత్రమే ఉపయోగించబడాలి. జర్నలిస్టులు, యూట్యూబర్లు, సామాజిక మాధ్యమ కార్యకర్తలపై కేసులు నమోదవుతున్నప్పుడు చట్ట అమలులో సమానత్వం, పారదర్శకత అత్యంత అవసరం.తెలుగు రాష్ట్రాల మధ్య పరిపాలనా సహకారం అవసరమే. కానీ ఆ సహకారం రాజ్యాంగ విలువలను బలపరచేదిగా ఉండాలి; ప్రజల్లో భయం లేదా అనుమానం పెంచేదిగా కాకూడదు. ఒక రాష్ట్రానికి చెందిన పోలీసులు మరో రాష్ట్రంలో చేపట్టే ప్రతి చర్య స్థానిక ప్రజల మనోభావాలపై ప్రభావం చూపుతుంది. అందువల్ల ఇలాంటి ఆపరేషన్లు అత్యంత బాధ్యతతో, చట్టపరమైన ప్రమాణాలకు కట్టుబడి నిర్వహించాల్సిన అవసరం ఉంది.తెలంగాణలో ఇప్పటికే ఈ ఘటనపై జర్నలిస్టు సంఘాలు, పౌరహక్కుల కార్యకర్తలు, తెలంగాణ ఉద్యమంతో అనుబంధం ఉన్న పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జర్నలిస్టులపై ఒత్తిడి పెంచుతున్నారనే భావన బలపడితే అది మీడియా స్వేచ్ఛకు ప్రతికూల సంకేతంగా మారుతుంది. స్వేచ్ఛాయుత మీడియా ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభంగా పరిగణించబడుతుంది. ప్రభుత్వాలను ప్రశ్నించే హక్కు మీడియాకు ఉంది. అదే సమయంలో మీడియా కూడా చట్టబద్ధ పరిమితుల్లో పనిచేయాల్సిన బాధ్యత కలిగి ఉంటుంది. ఈ రెండు సూత్రాల మధ్య సమతుల్యత కోల్పోతే ప్రజాస్వామ్య ఆరోగ్యం దెబ్బతింటుంది.ఈ వ్యవహారం మరో ప్రమాదకరమైన కోణాన్ని కూడా బయటపెడుతోంది. తెలంగాణలో ప్రశాంతంగా జీవిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రజలపై అవసరం లేని అనుమానాలు, భావోద్వేగాలు పెరిగే పరిస్థితి ఏర్పడకూడదు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో నివసిస్తున్న తెలంగాణ ప్రజల భద్రతపై కూడా ప్రశ్నలు తలెత్తకూడదు. ప్రభుత్వాల చర్యలకు సాధారణ ప్రజలను బాధ్యులుగా చూడడం సమాజానికి హానికరం. అయితే పోలీసు వ్యవస్థ రాజకీయ ప్రభావంలో పనిచేస్తోందనే భావన బలపడితే ప్రాంతీయ వైషమ్యాలకు అది ఇంధనం పోసే ప్రమాదం మాత్రం ఉంటుంది. ఇలాంటి పరిణామాలను నివారించడం రెండు రాష్ట్రాల ప్రభుత్వాల బాధ్యత.ఈ ఘటనపై స్వతంత్ర విచారణ జరగాలని, అరెస్టు ప్రక్రియలో చట్టపరమైన నిబంధనలు పూర్తిగా పాటించబడినాయా లేదా అన్నది నిష్పాక్షికంగా పరిశీలించాలని అనేక వర్గాలు కోరుతున్నాయి. నిజంగా విధివిధానాల ఉల్లంఘన జరిగి ఉంటే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం మాత్రమే ప్రజల్లో విశ్వాసాన్ని పునరుద్ధరిస్తుంది. అదే సమయంలో తప్పుడు ఆరోపణలు అయితే అవి కూడా పారదర్శకంగా ఖండించబడాలి. వాస్తవాలు వెలుగులోకి రావడం ప్రజాస్వామ్య ప్రయోజనానికే అవసరం.పోలీసులు ఏ ప్రభుత్వానికీ రాజకీయ ఆయుధాలు కాదు; వారు రాజ్యాంగానికి జవాబుదారీగా ఉండే ప్రజాసేవకులు. అధికార పార్టీని విమర్శించిన వారిని లక్ష్యంగా చేసుకోవడం, అరెస్టులను భయపెట్టే సాధనంగా ఉపయోగిస్తున్నారనే భావన కలిగించే చర్యలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం. ఒక జర్నలిస్టు ఇంటి వద్ద జరిగిన సంఘటన దేశవ్యాప్తంగా పోలీసు వ్యవస్థపై ప్రశ్నలు లేవనెత్తే పరిస్థితి రావడం ఎవరికీ మంచిది కాదు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వం మారవచ్చు, అధికారాలు మారవచ్చు; కానీ చట్టం ముందు అందరూ సమానులనే సూత్రం మారకూడదు. అరెస్టు చట్టబద్ధమైనదైనా, ఆ ప్రక్రియలో మానవ గౌరవం దెబ్బతింటే ప్రజాస్వామ్యం ఓడిపోయినట్టే. రెండు తెలుగు రాష్ట్రాలు పోటీ పడాల్సింది అభివృద్ధిలో, సంక్షేమంలో, పెట్టుబడుల ఆకర్షణలో తప్ప, పౌరహక్కులపై అనుమానాలు రేకెత్తించే ఘటనల్లో కాదు. చట్టం కంటే అధికారం పెద్దదనే సందేశం సమాజానికి వెళ్లకుండా చూడటం ప్రభుత్వాలకూ, పోలీసు వ్యవస్థకూ అత్యంత పెద్ద బాధ్యత.

**డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్.**
ramkishore.1504@gmail.com

# ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారం అందించాలి

**- షాద్ నగర్ ఆర్డీఓ ఎన్.ఆర్. సరిత**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 02 (జర్నలిస్ట్ డైరీ) :** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా బూర్గుల గ్రామంలో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ విధానాన్ని షాద్‌నగర్ ఆర్డీఓ ఎన్.ఆర్. సరిత పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి అర్హత కలిగిన ఓటరికి తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారం అందించాలని, ఫారాలను తిరిగి స్వీకరించిన అనంతరం వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని బూత్ స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఫరూక్‌నగర్ తహసీల్దార్ నాగయ్యతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక కార్యక్రమాలతో గ్రామాల్లో ఐక్యత పెరుగుతుంది

**- షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 02 (జర్నలిస్ట్ డైరీ) :** మహేశ్వరం మండలం గట్టుపల్లి గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ గొల్ల కేతమ్మ, భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్థంభ ప్రాణ ప్రతిష్ఠ, బొడ్రాయి పండుగ మహోత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారు, స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, యాదవ సంఘం నాయకులు, గ్రామ ప్రజలను అభినందించారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో ఐక్యతను, సామరస్యాన్ని పెంపొందించడంతో పాటు సనాతన సంప్రదాయాలను భావితరాలకు చేరవేస్తాయని అన్నారు. గ్రామ ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, యాదవ సంఘం నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాగారం కాంగ్రెస్ అధ్యక్ష నియామకాన్ని వ్యతిరేకించిన సీనియర్ నాయకులు

**నాగారం, జూలై 2:-(జర్నలిస్ట్ డైరీ)** మేడ్చల్ జిల్లాలోని పలు డివిజన్లకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను పీసీసీ నియమించిన నేపథ్యంలో నాగారం డివిజన్ అధ్యక్షుడిగా ఎలసాని భూమయ్య యాదవ్ నియామకాన్ని స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు వ్యతిరేకించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా కష్టపడి పనిచేసిన కార్యకర్తలను పక్కనపెట్టి, తోటకూర వజ్రేష్ యాదవ్‌కు బంధుత్వం ఉన్న కారణంగానే ఎలసాని భూమయ్యకు పదవి కట్టబెట్టారని ఆరోపించారు. దీంతో నిజాయితీగా పనిచేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నంరాజు సతీష్ గౌడ్ మాట్లాడుతూ “20 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నాను. గతంలో మూడు సార్లు పార్టీ పదవి కోసం దరఖాస్తు చేసుకున్నా



అవకాశం రాలేదు. కానీ కేవలం బంధుత్వం కారణంగా ఎలసాని భూమయ్య యాదవ్‌కు డివిజన్ అధ్యక్ష పదవి ఇవ్వడం సామాన్య కార్యకర్తలకు తీవ్ర అన్యాయం” అని విమర్శించారు.కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ గూడూరు అశోక్ గౌడ్ మాట్లాడుతూ 1978 చెన్నారెడ్డి ముఖ్యమంత్రి గా వున్నపటి నుండి పార్టీకి పనిచేతున్నాము కనీసం సీనియర్ అని గౌరవం లేకుండా ఇష్టనుసారంగా వజ్రష్ యాదవ్ వ్యవహారిస్తున్నాడని, వజ్రష్ యాదవ్ ను నాగారం మున్సిపల్ కార్యకర్తలు అందరు వ్యతిరేకిస్తున్నారు. రాబోయే రోజులో నాగారం లో వజ్రష్ ని తిరగనీయం అనీ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో నాగారం డివిజన్ మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాసరెడ్డి, మాజీ కౌన్సిలర్ పంగ హరిబాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దాసోహం నర్సింగ్ రావు (చిన్న ), బాలు యాదవ్, దాసరి రాంరెడ్డి, కిట్టు యాదవ్, సత్యనారాయణ యాదవ్, రవి, పంగ శ్రీహరి, గౌస్, ప్రవీణ్ యాదవ్, రామాగోని శ్రీనివాస్ గౌడ్, మనోహర్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రహిత సమాజం కోసం రాజీ లేని కృషి చేస్తాం

**- పియేసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 02 (జర్నలిస్ట్ డైరీ) :** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వరకు చేపడుతున్న వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి లో జరుగుతున్న 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులను సీఎంసీ ఇంజనీరింగ్ , టౌన్ ప్లానింగ్. ఎలక్ట్రికల్ విభాగం అధికారులు తాజా మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి పరిశీలించిన పియేసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ... ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వెళ్లే రోడ్డు వయా ఎల్లమ్మబండ రోడ్డు నిత్యం ట్రాఫిక్ సమస్య తో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు అని , ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై 100 ఫీట్ రోడ్డు విస్తరణ చేపట్టడం జరిగినది అని , దానిలో భాగంగా తీసుకోవాల్సిన చర్యల పై గతంలో అధికారులతో కలిసి ఉషముళ్ళపూడి కమాన్ నుండి సిక్కుల బస్తీ వరకు పాదయాత్ర గా స్వయంగా నడుచుకుంటూ వెళ్లడం జరిగిన సంగతి విదితమే అని తెలియచేసారు. 100 ఫీట్ రోడ్డు విస్తరణలో ఉన్న అడ్డంకులను తొలగిస్తూ తీసుకోవాల్సిన చర్యల పై చర్చించి, ప్రణాళిక ను రూపొందించి రోడ్డు విస్తరణ పనులు వెంటనే చేపట్టి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, రోడ్డు మధ్యలో వచ్చిన బండ రాళ్ళ ను తొలగించడం జరుగుతుంది అని, రోడ్డు విస్తరణలో అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం జరిగినది అని తెలియచేసారు. ఉషముళ్ళపూడి కమాన్ నుండి సిక్కుల బస్తి వరకు ఎల్లమ్మ బండ రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డు పక్కన గల విద్యుత్ స్థంబాలను స్థాన భ్రంశం చేపట్టడం జరిగినది అని అన్నారు. ప్రజలకు ట్రాఫిక్ రహిత , సుఖవంతమైన ,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని, ప్రజలకు రోడ్డు ఎంతగానో ఉపయోగపడుతుంది అని చెప్పడం జరిగినది. 100 ఫీట్ రోడ్డు విస్తరణ పై అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగినది అని,ఏ చిన్న సమస్య అయిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ,కార్యకర్తలు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# నవాబుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా రావుగారి వెంకట్ రెడ్డి నియామకం

**వికారాబాద్ జిల్లా (జర్నలిస్ట్ డైరీ)** నవాబుపేట్ మండలం లో ఈరోజు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రాజజ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ మరియు చేవెళ్ల సశానసభ్యులు శ్రీ కాలే యాదయ్య గారు మరియు వికారాబాద్ జిల్లా అధ్యక్షులు దరసింగ్ మరియు యెల్లకొండ గ్రామ మాజి సర్పంచ్ గుడిమాల్క్ పూర్ మార్కెట్ డైరెక్టర్ రావుగారి వెంకట్ రెడ్డి గారికి వికారాబాద్ జిల్లా నావబుపేట్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునీ గా కాంగ్రెస్ పార్టీ నియమించడం జరిగింది రావు గారి వెంకట్రెడ్డి మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తల కు కృతజ్ఞతలు తెలియజేశారు నవాబుపేట్ సీనియర్ ఈ ప్రోగ్రాంలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పోలీస్ రాంరెడ్డి నాగిరెడ్డి ప్రభాకర్ సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు బాల్వంత్ రెడ్డి మార్కెట్ కమిటీ చెర్మన్



రాథోడ్ రవీందర్ రెడ్డి దేవయ్య పాల్గొన్నారు

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

# అనుమతి లేని అక్రమ నిర్మాణాలు కూల్చివేసిన మున్సిపల్ అధికారులు....





**నాగారం, జూలై 2:-(జర్నలిస్ట్ డైరీ)** నాగారం డివిజన్‌లో అనుమతి లేకుండా అదనపు అంతస్తు నిర్మాణం చేపట్టిన భవనంపై మున్సిపల్ అధికారులు గురువారం కూల్చివేత చర్యలు చేపట్టారు. డివిజన్‌లోని నేషనల్ మార్ట్ ఎదురుగా ఉన్న హెచ్.నెం. 9-949 భవనంలో సంబంధిత శాఖ అనుమతులు లేకుండా అదనపు అంతస్తు నిర్మిస్తున్నారని స్థానికులు చేసిన ఫిర్యాదుల మేరకు అధికారులు తనిఖీలు నిర్వహించారు. నిర్మాణం నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు గుర్తించి, అక్రమంగా నిర్మించిన భాగాన్ని కూల్చివేశారు.అనుమతులు లేకుండా లేదా మంజూరైన ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని మున్సిపల్ అధికారులు హెచ్చరించారు. భవన నిర్మాణాలు ప్రారంభించే ముందు తప్పనిసరిగా సంబంధిత శాఖల నుంచి అనుమతులు పొందాలని ప్రజలకు సూచించారు.

## మల్కాజ్గిరి కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ మేడిపల్లి డివిజన్‌లో ఓటర్ లిస్టు సవరణ కార్యక్రమాన్ని పరిశీలించిన - డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్



**నాగారం, జూలై 2:-(జర్నలిస్ట్ డైరీ)** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ మేడిపల్లి డివిజన్‌లో కొనసాగుతున్న ప్రత్యేక ఓటర్ లిస్టు సవరణ (సర్) కార్యక్రమాన్ని మేడ్చల్ -- మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియను బీఎల్ఓలు, బీఎల్ఏలు ఎలా నిర్వహిస్తున్నారో పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి అర్హుడైన పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఎవరూ తమ ఓటు హక్కును కోల్పోకుండా అధికారులు పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా సవరణ ప్రక్రియను నిర్వహించాలని కోరారు. అలాగే బూత్ లెవల్ ఏజెంట్లు (బిఎల్ఏలు) ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్లకు అవసరమైన సహాయం అందించాలని, ఓటరు జాబితాలో ఏవైనా పొరపాట్లు ఉంటే వెంటనే గుర్తించి సరిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ వివరాలను పరిశీలించి అవసరమైన సవరణలు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ డిప్యూటీ

మేయర్ శివ కుమార్ గౌడ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి , మాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు వంగేటి ప్రభాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ కాల్ సెక్రెటరీ ఏనుగు జలంధర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీఎల్ఏలు, కార్యకర్తలు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# చీరాలలో సర్ కార్యక్రమం



**నాగారం, జూలై 2:-(జర్నలిస్ట్ డైరీ)** చీర్యాల భూత్ నెంబర్ 287లో "స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్" (సర్) లో ఇంటి ఇంటికి ఎమ్యూనరేషన్ ఫార్మ్స్ ఇచ్చే కార్యక్రమంలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, చీర్యాల మాజీ ఉపసర్పంచ్ జిల్లాల తిరుమల రెడ్డి, భరాస మండల నాయకులు, చీర్యాల మాజీ ఉపసర్పంచ్ బర్లపాటి రమేష్, కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు రేగు జంగయ్య, జీపీఓ ఏర్పుల స్వప్న, విఆర్ఎ కోల రమేష్ యాదవ్, బిఎల్ఓలు తునికి భాగ్య లక్ష్మీ, కోల అనురాధ, బోడ భాగ్యమ్మ, భారాస నాయకులు బర్లపాటి వెంకటేష్ మరియు బిఎల్ఎలతో కలసి పాల్గొన్న దృశ్యాలు. ఈ సందర్భంగా జిల్లాల తిరుమల రెడ్డి మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో బిఎల్ఎ-2ల పాత్ర కీలకమని, మరియు రాజకీయ పార్టీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో ఖచ్చితమైన ఓటర్ల జాబితా కీలకమని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో నమోదయ్యేలా పనిచేయాలని కోరారు."ప్రతి ఓటు విలువైనదని, ప్రతి అర్హుడైన పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా కృషి చేద్దాం అని అన్నారు.

# ఎన్యుమరేషన్ పత్రాన్ని శేరిలింగంపల్లి శాసన సభ్యులకు అందచేసిన గౌరవ ఏరో/ డిసి చాముండేశ్వరి



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 02 (జర్నలిస్ట్ డైరీ) :** సర్ కార్యక్రమంలో భాగంగా ప్రతీ ఓటరును కలిసి ఎన్యూమరేషన్ ఫారాన్ని అందజేస్తున్న క్రమంలో ఈ రోజు పిఏసి చైర్మన్ అరెక పూడి గాంధీ ని వివేకానంద నగర్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఎన్యుమరేషన్ పత్రాన్ని అందచేసిన గౌరవ ఏరో/ డిసి చాముండేశ్వరి మరియు ఇతర అధికారులు అనంతరం అధికారులు వారి కుటుంబ సభ్యుల ఓటరు పరిశీలన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా మారిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ- సర్ లో భాగంగా ప్రతీ ఒక్కరు తమ వివరాలను ఎన్యుమరేషన్ పత్రంలో పూర్తి వివరాలు నింపి , సంతకం చేసి బిఎల్వో లకు అందచేయాలని, ప్రతి ప్రతి దశను స్పష్టంగా తెలుసుకొని సరైన వివరాలతో మీ ఫారమ్‌ను పూర్తి చేయాలని. ఏవైనా సందేహాలుంటే మీ బూత్ లెవల్ ఆఫీసర్లను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని తెలియచేశారు.రాజ్యాంగం మనకు కల్పించిన గొప్ప ఆయుధం ఓటు హక్కు అని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన గొప్ప ప్రజాస్వామ్య దేశం మనది అని, ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రతి ఓటు అమూల్యమైనది. ఓటు హక్కు కోల్పోతే ప్రజాస్వామ్య మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుంది.కావున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా సర్ కార్యక్రమంలో పాల్గొని తమ అమూల్యమైన ఓటు ను నమోదు చేసుకోవాలని తెలియచేశారు.సర్ లో భాగంగా ఓటరు జాబితాలో పేరు ఉన్న ప్రతి ఒక్కరికి ఎన్యూమరేషన్ ఫామ్ ఇస్తారు అని, ఫామ్ తిరిగి బీఎల్ ఓ కు ఇచ్చినవారికి మాత్రమే ఓటు హక్కు ఉంటుందని, బీఎల్ ఓలు ఇంటింటికి తిరిగి ఎన్యూమరేషన్ ఫామ్ ఇస్తారని, తిరిగి బీఎల్ఓ నే తీసుకుంటారని, ఇలా ప్రతి ఇంటికి మూడు సార్లు వస్తారని తెలిపారు. ఎన్యూమరే షన్ ఫామ్ లో కుటుంబంలోని ఎవరైనా ఒకరు సంతకం చేయాల్సి ఉంటుందని, లేదంటే ముసాయిదా ఓటరు. జాబితాలో పేరు ఉండదన్నారు. ఎన్యూమరేషన్ ఫామ్ అక్ నాలెడ్జిమెంట్ కూడా ఇస్తారని తెలిపారు. ఎన్యూమరేషన్ అందజేసేటప్పుడు ఎలాంటి డాక్యుమెంట్స్ ఇవ్వాల్సిన అవసరంలేదని స్పష్టం చేశారు. ఫామ్ ఇచ్చినవాళ్ల పేరు ముసాయిదా ఓటరు జాబితాలో ఉంటుందని, తర్వాత ఫైనల్ ఓటరు జాబితాలో కూడా ఉంటుందని వివరించారు. ముసాయిదా ఓటరు జాబితాలో పేరు ఉండనివాళ్లకు సంబంధించిన జాబితాను ఈ ఆ0 ఆఫీసుల వద్ద పబ్లిష్ చేస్తామని చెప్పారు. వారికి ఈఆర్ ద్వారా నోటీసులు జారీచేస్తారని, ఎన్నికల సంఘం గుర్తించిన ఐడీ కార్డులను జతపర్చి అధికారులకు అందజేయాలని గాంధీ సూచించారు.

**గుర్తింపు కార్డులు ఇవే.**

ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ తర్వాత ఎన్నికల నమోదు అధికారి/ సహాయక ఎన్నికల నమోదు అధికారి ప్రతిపాదిత ఓటరు అర్హతపై సందేహం కలిగి నోటీసు జారీ చేస్తే సంబంధిత ఓటరు తన అర్హతను నిరూపించుకోవడానికి సహాయక పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది.ఏదైనా కేంద్ర ప్రభుత్వం/రాష్ట్ర ప్రభుత్వం/ప్రభుత్వ రంగ సంస్థ (పీఎసీయూ) సాధారణ ఉద్యోగి/ పెన్షనర్కు జారీ చేయబడిన ఏదైనా గుర్తింపు కార్డు/పెన్షన్ చెల్లింపు ఉత్తర్వులు,1987కు ముందు భారతదేశంలో ప్రభుత్వం / స్థానిక సంస్థలు/ బ్యాంకులు/తపాలా యం/ఎల్బీసీ/పీఎసీయూ ద్వారా జారీ చేయబడిన ఏదైనా గుర్తింపు కార్డ్/సర్టిఫికేట్/పత్రం,
పాస్పోర్ట్, గుర్తింపు పొందిన బోర్డులు
విశ్వవిద్యాలయాలు జారీ చేసిన మెట్రిక్యులేషన్/ విద్యా ధృవీకరణ పత్రం,
రాష్ట్ర అధికార సంస్థ జారీ చేసిన శాశ్వత నివాస ధృవీకరణ పత్రం,
అటవీ హక్కుల ధృవీకరణ పత్రం,
ఓబీసీ/ఎస్సీ/ఎస్టీ లేదా ఏదైనా కుల ధృవీకరణ పత్రం,
రాష్ట్ర/ స్థానిక అధికారులు జారీ చేసిన కుటుంబ నమోదు పత్రం,
ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా భూమి/గృహ కేటాయింపు ధృవీకరణ పత్రాలను పరి గణనలోకి తీసుకుంటారు అని గాంధీ జి తెలియచేశారు.

ఫారం సమర్పించే ముందు చెక్‌లిస్ట్:
తాజా ఫోటో అంటించారా?
పుట్టిన తేదీ సరిగ్గా రాశారా?
మొబైల్ నంబర్ ఇచ్చారా?
తండ్రి/తల్లి/భార్య/భర్త వివరాలు నింపారా?
2002 సర్ వివరాలు ఉంటే నమోదు చేశారా?
సంతకం చేశారా?
బీఎల్వో నుండి అక్‌నాలెడ్జ్‌మెంట్ (రసీదు) తీసుకున్నారా?.
సంతకం పెట్టిన ఇంకో ఫారం మీకు బీఎల్వో ఇస్తారు. దానిని జాగ్రత్తగా ఉంచుకోండి.

**ముఖ్య సూచన:**

ఫారం ఇచ్చేసి వెళ్లిపోవద్దు. బీఎల్వో నుండి అక్‌నాలెడ్జ్‌మెంట్ లేదా రసీదు తప్పనిసరిగా తీసుకోండి. అలాగే మీరు సమర్పించిన ఫారం మరియు జత చేసిన పత్రాల ఫోటోకాపీలు మీ వద్ద భద్రంగా ఉంచుకోండి.లి

ముఖ్య సూచనలు
భయపడవద్దు, గందరగోళానికి గురికావద్దు.
ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తిగా, స్పష్టంగా నింపండి.
బీఎల్వో కి నిర్ణీత సమయంలో అందజేయండి.
ఫారం సమర్పించిన తర్వాత తప్పనిసరిగా అక్‌నాలెడ్జ్‌మెంట్ (రసీదు) తీసుకోండి.
మీ వద్ద ఉన్న పాత, కొత్త పత్రాలన్నింటినీ భద్రంగా ఉంచుకోండి.
మీ కుటుంబ సభ్యులు, బంధువులు, పొరుగువారికి కూడా ఈ ప్రక్రియ గురించి తెలియజేయండి.
సోషల్ మీడియాలో వచ్చే ప్రతి సందేశాన్ని నమ్మవద్దు.
అధికారిక సమాచారం మాత్రమే విశ్వసించండి.
తప్పుడు వార్తలు, పుకార్లు, భయాందోళనలు కలిగించే సందేశాలను ఫార్వర్డ్ చేయవద్దు.
ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను నిర్వర్తించాలి.
"మీ ఫారం -మీ బాధ్యత.మీ ఓటు -- మీ హక్కు. సమయానికి ఫారం సమర్పించండి, అక్‌నాలెడ్జ్‌మెంట్ తీసుకోండి, ఇతరులకు కూడా సహాయం చేయండి."
ఈ కార్యక్రమంలో ఏఎంసీ వహీద్ అలీ, బి. ఎల్. ఓ పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భద్రత కుదింపు ఒక కుట్ర

## కొడంగల్‌లో ప్రజా సంఘాల తీవ్ర ఆగ్రహం




**జర్నలిస్ట్ డైరీ కొడంగల్ జూలై 02 :-** మాజీ ఐపీఎస్ అధికారి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు ఉన్న భద్రతను ప్రభుత్వం తగ్గించడాన్ని నిరసిస్తూ వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో స్వేరోస్ అలాగే వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఒక ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు ఎర్రన్ పల్లి శ్రీనివాస్ స్వేరోస్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ బోడ వెంకటేష్ బీసీ సేన జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వెంకటేశ్వర్లులు మాట్లాడుతూ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ దేశం కోసం 26 సంవత్సరాలు తన ప్రాణాన్ని పణంగా పెట్టి దేశ రక్షణకై దేశ సమగ్రతకై పాటుపడి పనిచేసిన వ్యక్తి అని కొనియాడారు. ఐపీఎస్ అధికారిగా గురుకులాల ద్వారా లక్షలాది మంది బహుజన బిడ్డల జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నతమైన వ్యక్తికి ఈరోజు కుట్రపూరితంగా ఆనాటి ప్రభుత్వం ఇచ్చినటువంటి భద్రతను తగ్గించడం ఒక పథకం ప్రకారం జరుగుతున్న కుట్ర అని వారు ఆరోపించారు.కాబట్టి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కి గత ప్రభుత్వం కేటాయించినటువంటి బుల్లెట్ ప్రూఫ్ కార్ 2o2 ఎక్స్ (ఆ) కేటగిరీ సెక్యూరిటీని వెంటనే పునరుద్ధరించాలని స్వేరోస్ అలాగే ప్రజా సంఘాల తరఫున డిమాండ్ చేస్తూ ఈ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు.ఒకవేళ ప్రభుత్వం స్పందించి భద్రతను పునరుద్ధరించని పక్షంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి 33 జిల్లాల తరఫున స్వేరోస్ అన్ని ప్రజా సంఘాల సమక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వర్లు, ఎర్రన్ పల్లి శ్రీనివాస్ అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి గౌరీగల కృష్ణ వివిధ సంఘాల ముఖ్యమైన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పట్ల తీవ్ర వివక్ష చూపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం: ఎమ్మెల్సీ కోటిరెడ్డి



**గుర్రంపోడు,జూలై 02 జర్నలిస్ట్ డైరీ** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల తీవ్ర వివక్ష చూపిస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎం.సి.కోటిరెడ్డి ధ్వజమెత్తారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ ప్రవేశపెట్టిన 24 గంటల ఉచిత కరెంట్‌ను ప్రస్తుత ప్రభుత్వం సరిగ్గా ఇవ్వకుండా రైతులను ఘోరంగా మోసం చేస్తోందని ఆయన ఆరోపించారు.గురువారం గుర్రంపోడు మండల కేంద్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ కోటిరెడ్డి కేక్ కట్ చేసి పాశం గోపాల్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రంలో వడ్ల కొనుగోలు ప్రక్రియ అస్తవ్యస్తంగా మారిందని, తూకంలో ఇష్టారాజ్యంగా కోతలు విధిస్తూ రైతుల శ్రమను దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అన్నదాతలకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం, వారిని నిలువునా ముంచుతోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం ఇలాఖలో 'కిలాడీ' ఇసుక దందా






**-ఒకే నంబర్‌తో రెండు లారీలు**
**-ఆర్టీవో సీజ్ చేసిన 24 గంటల్లోనే అదే నంబర్ ప్లేట్‌తో కొడంగల్ లో మరో లారీ ప్రత్యక్షం**
**-అధికారుల అండతోనే ఈ మాయాజాలమా?**
**-నివ్వెరపోతున్న కొడంగల్ లారీ అసోసియేషన్ సభ్యులు.**

**జర్నలిస్ట్ డైరీ కొడంగల్ జులై 02 :-** కొడంగల్ నియోజకవర్గంలో నియమ నిబంధనలను తుంగలో తొక్కి అధికారుల కళ్లు గప్పి సాగుతున్న ఒక అంతరాష్ట్ర ఇసుక దందా కొడంగల్‌లో కలకలం రేపుతోంది. సినిమా ఫక్కీలో ఒకే నంబర్ ప్లేట్‌ను రెండు వేర్వేరు లారీలకు వాడుతూ అక్రమార్కులు సాగిస్తున్న మాయాజాలం తాజాగా బట్టబయలైంది. ఆర్టీవో అధికారులు ఒక లారీని సీజ్ చేసిన కేవలం 24 గంటల వ్యవధిలోనే అదే నంబర్‌తో ఉన్న మరో లారీ ఇసుక లోడుతో ప్రత్యక్షం కావడం స్థానికంగా తీవ్ర సంచలనంగా మారింది.

**అసలేం జరిగిందంటే..?**

ఆంధ్రప్రదేశ్ నుంచి కొడంగల్‌కు ఎలాంటి బిల్లులు అనుమతులు లేకుండా వస్తున్న ాూూా 39 ఔజు 1346 నంబర్ గల ఇసుక లారీని రెండు రోజుల క్రితం స్థానిక లారీ అసోసియేషన్ సభ్యులు పట్టుకున్నారు. దీనిపై స్పందించిన ఆర్టీవో అధికారులు సదరు లారీకి రూ.1.75 లక్షల భారీ జరిమానా విధించి సీజ్ చేశారు. అసలు కథ ఇక్కడే అడ్డం తిరిగింది అధికారులు సీజ్ చేసిన లారీ పోలీస్ నిఘాలో ఉండగానే సరిగ్గా మరుసటి రోజు అదే నంబర్ ప్లేట్‌తో ఉన్న మరో లారీ తాండూర్ రోడ్డులోని డంపింగ్ యార్డులో ఇసుక అన్‌లోడ్ చేస్తూ లారీ అసోసియేషన్ కంటపడింది. నంబర్ ప్లేట్ మార్చి ఇంకో లారీతో యథేచ్ఛగా దందా సాగిస్తున్న అక్రమార్కుల బరితెగింపును చూసి అందరూ ముక్కున వేలేసుకున్నారు. ఈ వ్యవహారం చూస్తుంటే పోలీసుల తీరుపై స్థానికులు ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

**తహసీల్దార్‌కు ఫిర్యాదు**

ఈ నకిలీ లారీ వ్యవహారాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ వారి నుంచి సరైన స్పందన రాలేదని పైగా తమతో దురుసుగా ప్రవర్తించారని లారీ అసోసియేషన్ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ రవాణా వెనుక కొందరు అధికారులు రాజకీయ నాయకుల లోపాయికారి ఒప్పందాలు ఉన్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో లారీ అసోసియేషన్ అధ్యక్షుడు బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు తహసీల్దార్ రాంబాబును కలిసి వినతిపత్రం సమర్పించారు. చట్టబద్ధంగా వ్యాపారం చేసే తమకు నష్టం చేకూరుస్తున్న ఈ అంతరాష్ట్ర ఇసుక మాఫియాపై సదరు నకిలీ నంబర్ లారీలపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన తహసీల్దార్ సంబంధిత శాఖలతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# మానవత్వం చాటిన డాక్టర్ చంద్రప్రియ



**వికారాబాద్ (జర్నలిస్ట్ డైరీ)** వికారాబాద్ నియోజకవర్గం, బంట్వారం మండలం, బసవపుర గ్రామానికి చెందిన తలారి శాంతప్ప గారికి, వారి ముగ్గురు కూతుర్లకు ఇటీవల రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రస్తుతం వారు వికారాబాద్‌లోని మెడిక్యూర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న డాక్టర్ ఏ. చంద్రప్రియ గారు వెంటనే ఆసుపత్రికి వెళ్లి, బాధితులను పరామర్శించారు. డాక్టర్లతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని, ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు.

# మహిళల స్వయం ఉపాధికి చేయూతగా ఉచిత టైలరింగ్ శిక్షణ..

**●మహిళా సాధికారతే ట్రస్ట్ ప్రధాన లక్ష్యం: చంద్రశేఖర్ రెడ్డి**



**చైతన్యపురి, జూలై 2 జర్నలిస్ట్ డైరీ** మహిళలను ఆర్థికంగా స్వావలంబులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో జయచంద్ర రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. దాదాపు నెల రోజులుగా సాగుతున్న ఈ శిక్షణలో మహిళలు ఉత్సాహంగా పాల్గొంటూ కుట్టు, అల్లిక, దుస్తుల రూపకల్పన తదితర అంశాల్లో ప్రావీణ్యం సాధిస్తున్నారు. శిక్షణలో భాగంగా వివిధ రకాల దుస్తుల కుట్టు విధానాలు, ఆధునిక డిజైనింగ్ పద్ధతులు, అల్లికలు, ఫినిషింగ్ టెక్నిక్స్‌తో పాటు స్వయం ఉపాధికి అవసరమైన ప్రాథమిక నైపుణ్యాలను శిక్షకులు అందిస్తున్నారు. ఈ శిక్షణ ద్వారా మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవడంతో పాటు కుటుంబ ఆర్థికాభివృద్ధికి తోడ్పడే సామర్థ్యాన్ని పెంపొందించుకుంటున్నారని నిర్వాహకులు తెలిపారు.


శిక్షణలో పాల్గొంటున్న మహిళలు ట్రస్ట్ అందిస్తున్న ఉచిత శిక్షణపై హర్షం వ్యక్తం చేస్తూ, తమ భవిష్యత్తుకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా ఉపాధి అవకాశాలకు బాటలు వేస్తోందని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, మహిళా సాధికారతకు ప్రాధాన్యత ఇస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో మరింత విస్తృత స్థాయిలో నిర్వహిస్తామని తెలిపారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని, వారికి ఉపాధి కల్పించే నైపుణ్య శిక్షణలను అందించడం ద్వారా వారి ఆర్థిక స్వావలంబనకు ట్రస్ట్ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. మహిళలకు ఉపయోగపడే సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టేందుకు ట్రస్ట్ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

# అభిషేకాలు అంటిరి..ఆగం జేస్తిరి

**-సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ జీవోను వ్యతిరేకిస్తాం**
**-డంపింగ్ యార్డ్ వ్యతిరేక కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ హెచ్చరిక**
**-మా గ్రామాలు నాశనం చేస్తామంటే ఊరుకోం..**
**-జీవో వెనక్కి తీసుకోకపోతే ప్రళయం సృష్టిస్తాం..**
**-ప్రభుత్వానికి మా ఆందోళనలు కనిపించలేదా..?**
**-ఐటీ పార్కు కోసం కేటాయించి ఇప్పుడు చెత్త వేస్తామంటారా..?**
**-రాజకీయాలకు అతీతంగా ఉద్యమించాలని పిలుపు**
**-ఏగిసిన ఉద్యమాలపై నీళ్లు చల్లి చల్లారిస్తిరి - ఇప్పుడేం సమాధానం చెబుతారు..?**

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 02 (జర్నలిస్ట్ డైరీ) :** సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ ను రద్దు చేస్తున్నామని చెప్పిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హామీతో ఉధృతమైన ఆందోళనలను విరమించి ఊపిరి తీసుకుంటున్న వేళ ప్రభుత్వం దీనిపై జీవోను అధికారికంగా విడుదల చేసి తమ ప్రాణాలకు ముప్పు తెచ్చి పెట్టిందని, ప్రజల ప్రాణాలకు ముప్పు తెచ్చే ఈ జీవోను ఎంత మాత్రం ప్రజలు సహించబోరని దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని డంపింగ్ యార్డ్ వ్యతిరేక కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ హెచ్చరిక జారీ చేశారు. గురువారం మీడియాలో వచ్చిన కథనాలపై సత్యనారాయణ స్పందించారు. జీవో జారీ వ్యవహారంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవలే ఊర్లన్నీ ఏకమై రాజకీయాల్లో కతీతంగా ఆందోళన చేపట్టి పాదయాత్ర ద్వారా జిల్లా కలెక్టర్ ను కలిసి తమగోడు విన్నవించామని, దీనిపై స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సైతం స్థానిక ప్రజలకు భరోసా ఇచ్చి డంపింగ్ యార్డ్ ఎట్టి పరిస్థితుల్లో రాదని చెప్పడంతో ఆందోళనలు విరమించామని, తీరా డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు ప్రభుత్వ జీవో విడుదల కావడం సబబు కాదని సత్యనారాయణ పేర్కొన్నారు.

ఓవైపు జవహర్ నగర్ ప్రజలు ఎలా నాశనం అవుతున్నారు ఇప్పుడు అదే మాదిరిగా సిద్ధాపూర్ తోపాటు 20 నుండి 30 గ్రామాల వరకు దీని బారిన పడి నాశనం అయ్యే పరిస్థితి దాపురించిందని సత్యనారాయణ పేర్కొన్నారు.



**ముందు నుంచే మాకు అనుమానం**

సిద్ధాపూర్‌లో 4 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన డంపింగ్ యార్డును 86 ఎకరాల్లో రూ.86 కోట్లతో ఏర్పాటు చేసేందుకు ఓ సంస్థ అన్ని అనుమతులు తీసుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు తాము గతంలో అనుమానాలు వ్యక్తం చేశామని తెలిపారు. హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ ఎంఎస్‌డబ్ల్యూ లిమిటెడ్ కంపెనీ పేరిట అనుమతులకు ఓ సంస్థ తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలికి దరఖాస్తు చేసుకున్నదనీ, ఈ ప్రాజెక్టును మున్సిపల్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ఫెసిలిటీ విత్‌ఔట్ ల్యాండ్ ఫిల్ పేరిట చేపట్టనున్నట్లు పేర్కొన్నదనీ సత్యనారాయణ గుర్తు చేశారు. ప్రాజెక్టులో భాగంగా 200 టీపీడీ (టన్ పర్ డే) సామర్థ్యం కలిగిన మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ, 200 టీడీపీ సామర్థ్యంతో ఫుడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్, 18 టీపీడీ సామర్థ్యం కలిగిన బయోగ్యాస్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేయనున్నారనీ, చెత్త నుంచి విద్యుత్‌ను ఉత్పత్తి చేసేందుకు 24 మెగావాట్‌ల సామర్థ్యం కలిగిన ప్లాంట్‌ను నిర్మించనున్నట్లు ప్రాజెక్టు విధి విధానాల్లో పేర్కొన్నారనీ ఆయన పేర్కొన్నారు. చెత్తను రీసైక్లింగ్, రీయూస్ విధానంలో నిర్వహించనున్నట్లు తెలుస్తున్నదనీ, సేకరించిన 4 వేల మెట్రిక్ టన్నుల చెత్త మొత్తాన్ని ప్రాసెసింగ్ చేసేందుకు డంపింగ్ యార్డ్ ఏర్పాటు కాబోతుందని తెలిపారు. సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డును ఏర్పాటు చేస్తారని తెలిసినప్పటి నుంచి పరిసర ప్రాంతాల్లోని తండాలు, ఇతర గ్రామాల ప్రజలు ఆందోళనలు చేపడుతున్నారనీ కొద్దిరోజులుగా ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నిరసనలు తెలుపుతున్నామని ఇక్కడ ఇతర ప్రాంతాల నుంచి సేకరించిన చెత్తను పడేయొద్దని ప్రభుత్వానికి డిమాండ్ చేశామని తెలిపారు. డంపింగ్ యార్డు ఏర్పాటు చేయడం వల్ల కాలుష్యం బారిన పడతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్టీలకు అతీతంగా రాజకీయ నేతలు సైతం ప్రజలతో పాటు ఆందోళనల్లో పాల్గొన్నారనీ, డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం వల్ల గాలి, నేల, భూగర్భ జలాలు కలుషితమవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని డంపింగ్ యార్డును ఏర్పాటు చేయొద్దని డిమాండ్ చేశామని తెలిపారు.

**ఐటీ భూములనీ కేటాయిస్తే..చెత్త వేస్తారా?**

గ్రామీణ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అప్పటి కేసీఆర్ ప్రభుత్వం సిద్ధాపూర్ భూములను ఐటీ పార్కు కోసం కేటాయించిందనీ సత్యనారాయణ తెలిపారు. ఈ ప్రాంతంలో రైతులు పంటలను ఎక్కువగా పండిస్తారనీ ఇందులో కొంత భూమిని కొన్ని ప్రాసెసింగ్ యూనిట్‌ల కోసం కూడా కేటాయించారన్నారు. విలువైన భూములను ప్రజల ప్రయోజనం కోసం వినియోగించాలే తప్ప.. ఈ ప్రాంతాన్ని కలుషితం చేసే చెత్త డంపింగ్ యార్డుకు ఎలా కేటాయిస్తారనీ సత్యనారాయణ తెలిపారు. పైగా ఈ ప్రాంతం నుంచి వర్షపునీరు పాటు కాలువల ద్వారా హిమాయత్‌సాగర్‌లో కలుస్తాయనీ, అలాంటప్పుడు చత్త డంపింగ్‌యార్డును ఈ ప్రాంతంలో ఏర్పాటు చేస్తే ఈ నీరు అంతా సాగర్‌లో కలిసి నగరానికి నీరందించే నీరు కలుషితం కాదా? టన్నులకొద్దీ చత్తను తీసుకొచ్చి ఇక్కడ నిల్వ చేస్తే ఇక్కడి ప్రజలు ఎలా జీవనం సాగిస్తారన్నారు. ఈ భూమిని ఈ ప్రాంతంలో చెత్త డంపింగ్‌యార్డును నిర్మిస్తే ఒప్పుకునే పరిస్థితి లేదనీ హెచ్చరించారు. అధికార పార్టీ నాయకులు ఆందోళనలపై నీళ్లు చల్లి ఉద్యమాన్ని చల్లచారని హామీ ఇచ్చిన ఎమ్మెల్యేకు పాలాభిషేకం చేశారని ఇప్పుడు ప్రజలకు ఏం సమాధానం చెబుతారని సత్యనారాయణ పత్రిక ముఖంగా ప్రశ్నించారు..

# ఘనంగా శ్రీ శృంగేరి శంకర మఠం వార్షికోత్సవాలు



**నాగోల్, జులై02 జర్నలిస్ట్ డైరీ** శ్రీ శృంగేరి శారద శంకర మఠం అల్కాపురి లో 19వ వార్షికోత్సవ ఉత్సవాలు జూన్ 30 నుండి జులై,2 వరకు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. గురువారం చివరి రోజు శ్రీ శారదా దేవి అమ్మవారికి, చంద్రమౌళి స్వామి కి, సీతారామచంద్ర స్వాములకు, దత్తాత్రేయునికి పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. శారద అమ్మవారికి, లక్ష పుష్పార్చన, సహస్ర కమలాల తో కమలార్చన నిర్వహించారు. అలాగే కలశాభిషేకము, దీంతో పాటు చండీ హోమం నిర్వహించారు. అనంతరం సాయంత్రం కచేరి సాంస్కృతిక కార్యక్రమాలు వైభవోపేతంగా నిర్వహించారు. అనంతరం శ్రీ శంకరమఠ నిర్వహణ అధ్యక్షులు కళా ప్రపూర్ణ విశ్వనాథ శోభనాద్రి వారు రచించిన జగన్మాత కథలు పుస్తకావిష్కరణను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రహ్మణ్యం అతిథిగా విచ్చేసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గాయకులు, నేమాని పార్థసారథి ఆలయ నిర్వాహకులు, అర్చకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అనారోగ్యం భరించలేక వృద్ధుడి ఆత్మహత్య

**గుర్రంపోడు, జూలై02 జర్నలిస్ట్ డైరీ** దీర్ఘకాలిక అనారోగ్యంతో మనస్థాపం చెందిన ఓ వృద్ధుడు గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన పిట్టలగూడెం గ్రామంలో జరిగింది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పగిడిమర్రి ఎల్లయ్య (66) అనే రైతు గత పదేళ్లుగా బీపీ, షుగర్ వ్యాధులతో బాధపడుతున్నాడు. ప్రతిరోజు రెండుసార్లు షుగర్ ఇంజెక్షన్లు తీసుకుంటున్న ఆయన, కొంతకాలంగా శరీరం తీవ్రంగా నీరసించడంతో జీవితంపై విరక్తి పెంచుకున్నాడుఈ



క్రమంలో మనస్థాపానికి గురైన ఎల్లయ్య బుధవారం (01.07.2026) ఉదయం తన ఇంటి వద్ద గడ్డి మందు తాగాడు. కుటుంబ సభ్యులు వెంటనే ఆయన్ను నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అక్కడ చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి 11 గంటల ప్రాంతంలో ఎల్లయ్య మృతి చెందాడు. మృతుడి కుమారుడు పగిడిమర్రి నరసింహ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## బిజినెస్

# చికెన్ ధరలకు రెక్కలు.. కొండెక్కిన కోడిగుడ్డు..!



ఒకప్పుడు సామాన్యుడికి అందుబాటులో ఉన్న చికెన్, కోడిగుడ్లు ఇప్పుడు భారంగా మారుతున్నాయి. గత కొన్ని రోజులుగా చికెన్, కోడిగుడ్ల ధరలు పెరుగుతూ వస్తున్నాయి. వారం రోజుల్లోనే గుడ్లు, కోడి మాంసం ధరలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. దాంతో మధ్యతరగతి కుటుంబాలు, నాన్‌వెజ్ ప్రియులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా వారాంతంలో చికెన్ కొనాలంటే ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది.తెలుగు రాష్ట్రాల్లో గత వారం వరకు కిలో స్కిన్‌లెస్ చికెన్ రూ.280 నుంచి రూ.300 మధ్య విక్రయించారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ప్రాంతాన్ని బట్టి రూ.300 నుంచి రూ.330 వరకు పలుకుతోంది. విజయవాడలోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. అక్కడ కూడా కిలో చికెన్ రూ.320 నుంచి రూ.330 వరకు అమ్ముతున్నారు. కొన్ని రిటైల్ దుకాణాల్లో ధరలు ఇంకా ఎక్కువగా ఉన్నట్లు వినియోగదారులు చెబుతున్నారు. చికెన్‌తోపాటు కోడిగుడ్ల ధరలు కూడా పెరిగాయి. నెల రోజుల క్రితం రూ.6 నుంచి రూ.7 మధ్య ఉన్న ఒక్క గుడ్డు ధర ప్రస్తుతం రూ.8కు చేరింది. దాంతో 30 గుడ్ల ట్రే కొనాలంటే దాదాపు రూ.240 అవుతోంది. ప్రొటీన్ కోసం గుడ్లపై ఆధారపడే కుటుంబాలకు ఇది అదనపు భారంగా మారింది. ఈ ధరల పెరుగుదలకు పలు కారణాలు కనిపిస్తున్నాయి. ఎండల తీవ్రతతో పౌల్ట్రీ ఫారాల్లో కోళ్ల మరణాలు పెరగడంవల్ల ఉత్పత్తి తగ్గింది. మరోవైపు మొక్కజొన్న, సోయాబీన్ వంటి దాణా ధరలు పెరగడంతో పౌల్ట్రీ నిర్వహణ వ్యయం కూడా పెరిగింది. దాంతో చాలామంది రైతులు కోళ్ల పెంపకాన్ని తగ్గించినట్లు వ్యాపారులు చెబుతున్నారు.

# ఒప్పో నుంచి ఫ్లాగ్‌షిప్ రేంజ్‌లో రెనో 16 సిరీస్ ఫోన్లు విడుదల.. కీలక ఫీచర్లు ఇవే

చైనాకు చెందిన ఒప్పో సంస్థ నుంచి వచ్చే ఫోన్లలో రెనో సిరీస్ ఫోన్లు మంచి సక్సెస్ అయ్యాయి. ఈ సిరీస్‌లో ఇప్పుడు మరో రెండు కొత్త ఫోన్లను సంస్థ ఇండియాలోకి లాంఛ్ చేసింది. అవి ఒప్పో రెనో 16. రెనో 16సీ. ఇవి రెండూ ఫ్లాగ్‌షిప్ ఫోన్లు. వీటితోపాటు ఒప్పో బబుల్‌ను కూడా సంస్థ విడుదల చేసింది. ఇది స్మార్ట్‌ఫోన్ కెమెరాతో కలిపి పనిచేసే మ్యాగ్నెటిక్ యాక్సెసరీ. వీటికి సంబంధించిన కీలక ఫీచర్లు, ధర వివరాలివి.

**ఒప్పో రెనో 16 ఒప్పో రెనో 16**

6.32 అంగుళాల ఫుల్ హెచ్‌డీంఅమోలెడ్ డిస్‌ప్లే, 3,500 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్, 120 హెర్ట్జ్ రిఫ్రెష్‌రేట్, ఆండ్రాయిడ్ 16 బేస్డ్ కలర్ ఓఎస్, 8జీబీం256జీబీ, 12జీబీం256జీబీ, ఫింగర్ ప్రింట్ సెన్సర్, ఫేస్ అన్‌లాక్, క్వాల్‌కామ్ స్నాప్‌డ్రాగన్ 7జన్ 4 ప్రాసెసర్, ట్రిపుల్ మెయిన్ కెమెరా (50ఎంపీ రేర్ కెమెరాం50ఎంపీ అల్ట్రావైడ్ం50ఎంపీ టెలీఫొటో కెమెరా), 50ఎంపీ సెల్ఫీ కెమెరా, 6,700 ఎంఏహెచ్ బ్యాటరీ, 80 వాట్స్ వైర్డ్ ఫాస్ట్ ఛార్జింగ్, 193 గ్రాముల బరువు, ఐపీ 66ంఐపీ68ంఐపీ69ంఐపీ69కే రేటింగ్ వంటి ఫీచర్లున్నాయి. ధరలు వేరియెంట్‌ను బట్టి రూ.61,999/రూ.67,999.




**ఒప్పో రెనో 16సీ**

6.57 అంగుళాల ఫుల్ హెచ్‌డీంఅమోలెడ్ డిస్‌ప్లే, 1,400 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్, 120 హెర్ట్జ్ రిఫ్రెష్‌రేట్, ఆండ్రాయిడ్ 16 బేస్డ్ కలర్ ఓఎస్, 8జీబీం128జీబీ, 8జీబీం256జీబీ, 12జీబీం256జీబీ, ఆక్టాకోర్ మీడియాటెక్ డైమెన్సిటీ 7,300 ప్రాసెసర్, ఫింగర్ ప్రింట్ సెన్సర్, ఫేస్ అన్‌లాక్, ట్రిపుల్ రేర్ కెమెరా (50ఎంపీ మెయిన్ కెమెరాం8ఎంపీ అల్ట్రావైడ్ం50ఎంపీ టెలీఫొటో కెమెరా), 50ఎంపీ సెల్ఫీ కెమెరా, 7,000 ఎంఏహెచ్ బ్యాటరీ, 80 వాట్స్ వైర్డ్ ఫాస్ట్ ఛార్జింగ్, యూఎస్‌బీ టైప్ సీ పోర్ట్, 197 గ్రాముల బరువు, ఐపీ 66ంఐపీ68ంఐపీ69ంఐపీ69కే రేటింగ్ వంటి ఫీచర్లున్నాయి. ధరలు వేరియెంట్‌ను బట్టి రూ.46,999/రూ.49,999/రూ.55,999.

వివిధ కార్డులపై డిస్కౌంట్లు, ఎక్స్‌ఛేంజ్ ఆఫర్లు వర్తిస్తాయి. ఈ నెల 9 నుంచి ఫ్లిప్‌కార్ట్, అమెజాన్‌తోపాటు ఒప్పో ఇండియా రిటైల్ స్టోర్‌లలో కూడా కొనుగోలు చేయవచ్చు. ఇవి స్టారీ వైట్, స్టెల్లార్ పర్పుల్, ట్విలైట్ వయొలెట్ రంగుల్లో లభిస్తుంది. వీటితోపాటు ఒప్పో బబుల్ అనే యాక్సెసరీని కూడా సంస్థ విడుదల చేసింది. ఇది ఒక మ్యాగ్నటిక్ స్టిక్కర్ వంటి డివైజ్. దీన్ని ఫోన్ వెనుక వైపు అతికించుకోవచ్చు. ఇది 1.73 అంగుళాల అమోలెడ్ డిస్‌ప్లే, 600 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్, 560 ఏంఏహెచ్ బ్యాటరీ కలిగి ఉంది. దీని ధర రూ.7,999.

# వరుసగా రెండో రోజూ లాభాలే..

అమెరికా-ఇరాన్ మధ్య దోహా వేదికగా జరుగుతున్న చర్చలు సానుకూల ఫలితాలను ఇవ్వనున్నాయనే అంచనాల నేపథ్యంలో దేశీయ సూచీలు వరుసగా రెండో రోజు కూడా లాభాల బాట పట్టాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర ఒక శాతం తగ్గి 70.80 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. గత రెండ్రోజులుగా తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్న ఐటీ షేర్లపై మదుపర్లు ఆసక్తిని కనబరుస్తున్నారు. ప్రస్తుతం డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ (94.96) బలపడింది. ఇన్ని సానుకూలాంశాల నేపథ్యంలో సెన్సెక్స్, నిఫ్టీ లాభాల్లో కదలాడుతున్నాయిగత సెషన్ ముగింపు (76,922)తో పోల్చుకుంటే గురువారం ఉదయం స్వల్ప లాబాలతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత




మరింత పైకి వెళ్లింది. ఉదయం 9:40 గంటల సమయంలో సెన్సెక్స్ 492 పాయింట్ల లాభంతో 77,415 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడుతోంది. ప్రస్తుతం 143 పాయింట్ల లాభంతో 24,149 వద్ద కదలాడుతోంది (రీశీఎఎ ఝతీఎవ్ అవఝర్ శీఝఎ). సెన్సెక్స్, నిఫ్టీలో కోఫోర్జ్, ఎక్సైడ్ ఇండస్ట్రీస్, ఇన్ఫోసిస్, ఇన్ఫో ఎడ్జ్, ఎంఫసిస్ మొదలైన షేర్లు లాభాల్లో ఉన్నాయి . వెర్నోవా టీడీ, అవెన్యూ సూపర్ మార్కెట్, హిటాచీ ఎనర్జీ, భెల్, సీజీ పవర్ మొదలైన షేర్లు నష్టాల బాటలో సాగుతున్నాయి. బ్యాంక్ నిఫ్టీ 322 పాయింట్ల లాభంతో ఉంది. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 169 పాయింట్ల లాభంతో ఉంది.

## శ్రీలంకలో టీమిండియా పర్యటన..
# ఆగస్టు 15 నుంచి టెస్టు సిరీస్

**కొలంబో**

టెస్టు సిరీస్ కోసం టీమిండియా జట్టు శ్రీలంక లో పర్యటించనున్నది. ఆగస్టు 15 నుంచి 27వ తేదీ మధ్య ఇరు జట్లు రెండు టెస్టుల్లో తలపనున్నాయి. వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్‌లో భాగంగా ఈ సిరీస్ నిర్వహిస్తున్నట్లు శ్రీలంక క్రికెట్ బోర్డు తెలిపింది. గాలేలో తొలి టెస్టు, కొలంబోలో రెండో టెస్టును వేదికగా ఫిక్స్ చేశారు. ఆగస్టు 15వ తేదీన గాలే ఇంటర్నేషనల్ స్టేడియంలో తొలి టెస్టు ప్రారంభంకానున్నది. ఆగస్టు 23వ తేదీ నుంచి కొలంబో స్టేడియంలో రెండో టెస్టు ఆడనున్నారు.గతంలో రెండు సార్లు వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్స్‌లో భారత్ ఓడిన విషయం తెలిసిందే. డబ్ల్యూటీసీ టైటిల్‌ను ఇండియా గెలవలేకపోయింది. ప్రస్తుతం డబ్ల్యూటీసీ రేసులో టీమిండియా జట్టు అయిదో స్థానంలో ఉన్నది. ఆ తర్వాత శ్రీలంక ఆరో స్థానంలో ఉంది. ఇక నవంబర్-



డిసెంబర్ నెలల్లో న్యూజిలాండ్‌లోనూ ఇండియా పర్యటించనున్నది. శుభమన్ గిల్ నేతృత్వంలోని భారత టెస్టు జట్టు ఇంగ్లండ్‌తో సిరీస్‌ను 2-2 తేడాతో డ్రా చేసుకున్నది. వెస్టిండీస్‌తో జరిగిన హోం సిరీస్‌ను గెలుచుకున్న విషయం తెలిసిందే. అయితే గత ఏడాది స్వదేశీ గడ్డపై దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్టు సిరీస్‌లో భారత్ ఘోర పరాభవాన్ని చవిచూసింది. 2017లో చివరిసారి శ్రీలంకలో భారత్ పర్యటించింది. 9 ఏళ్ల గ్యాప్ తర్వాత లంకలో టీమిండియా టెస్టు సిరీస్ ఆడనున్నది. గత సిరీస్‌ను భారత్ 3-0 తేడాతో గెలుచుకున్నది.

# చెన్నై సూపర్ కింగ్స్‌లో హార్దిక్ పాండ్యా..?

### -సీఎస్కే సీఈఓ కాశీ విశ్వనాథన్..!

ఐపీఎల్ క్రికెట్ అభిమానుల్లో ప్రస్తుతం ఒకే ఒక్క వార్త విపరీతంగా హల్‌చల్ చేస్తోంది. ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యాను రాబోయే సీజన్ కోసం చెన్నై సూపర్ కింగ్స్ ట్రేడ్ చేసుకోబోతోందనే ప్రచారం జోరందుకుంది. ఈ ఊహాగానాలపై తాజాగా సీఎస్కే సీఈఓ కాశీ విశ్వనాథన్ స్పందిస్తూ అసలు నిజానిజాలను వెల్లడించారు.

**ట్రేడింగ్ రేసులో చెన్నై.. సోషల్ మీడియాలో ప్రకంపనలు..**

గత ఐపీఎల్ సీజన్ ముంబై ఇండియన్స్‌కు అంతగా కలిసి రాలేదు. కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యా తీవ్ర విమర్శలను ఎదుర్కొన్నారు. ఆశించిన స్థాయిలో రాణించకపోవడంతో పాటు జట్టులో అంతర్గత విభేదాలు ఉన్నాయనే వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే హార్దిక్ పాండ్యా ముంబై జట్టును వీడాలని చూస్తున్నట్లు, ఆయనను దక్కించుకోవడానికి కోల్‌కతా నైట్ రైడర్స్, రాజస్థాన్ రాయల్స్‌తో పాటు మరో ఐదు ఫ్రాంచైజీలు పోటీ పడుతున్నట్లు ప్రచారం సాగింది. అందులో ముఖ్యంగా చెన్నై సూపర్ కింగ్స్ పేరు ప్రముఖంగా వినిపించింది. చెన్నై జట్టుకు ఒక అగ్రశ్రేణి



ఆల్‌రౌండర్ అవసరం ఉండటంతో, అభిమానులు కూడా హార్దిక్ రాకను నిజమేనని నమ్మారు. సీఎస్కే సీఈఓతో పాండ్యా ఉన్న పాత ఫోటోలను నెట్టింట వైరల్ చేస్తూ రచ్చ చేశారు.

**పుకార్లకు చెక్ పెట్టిన కాశీ విశ్వనాథన్..**

ఈ సంచలన వార్తలపై చెన్నై సూపర్ కింగ్స్ సీఈఓ కాశీ విశ్వనాథన్ స్పందిస్తూ ఇవన్నీ కేవలం పుకార్లేనని కొట్టిపారేశారు. ప్రస్తుతం తాము ఎలాంటి సమీక్షా సమావేశాలు నిర్వహించలేదని స్పష్టం చేశారు. అమెరికా పర్యటనలో ఉన్న ఆయన ఒక క్రీడా ఛానల్‌తో మాట్లాడుతూ, "గత సీజన్ ప్రదర్శనపై మా జట్టు ఇంకా ఎలాంటి విశ్లేషణ చేయలేదు. మేజర్ లీగ్ క్రికెట్ ముగిసిన తర్వాతే దీనిపై దృష్టి పెడతాం. మేము ఇప్పటివరకు హార్దిక్ పాండ్యాతో కానీ, ముంబై ఇండియన్స్ యాజమాన్యంతో కానీ మాట్లాడలేదు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదు" అని తేల్చి చెప్పారు.

**ముంబైని వీడాలని హార్దిక్ ఎందుకు అనుకుంటున్నారు?**

ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీలో హార్దిక్ పాండ్యాకు పరిస్థితులు అనుకూలంగా లేవనేది బహిరంగ రహస్యం. గత సీజన్‌లో జట్టు రెండు గ్రూపులుగా విడిపోయిందని, ఆటగాళ్లు కెప్టెన్ వ్యూహాలకు సహకరించలేదనే చర్చ నడిచింది. దీనికి తోడు అభిమానుల నుంచి వచ్చిన తీవ్రమైన ప్రతికూలత, ఒత్తిడి కారణంగా ఆయన ముంబై జట్టు నాయకత్వ బాధ్యతల నుండి తప్పుకుని, మరో జట్టులో కీలక పాత్ర పోషించాలని భావిస్తున్నట్లు క్రీడా వర్గాల సమాచారం.

## స్పోర్ట్స్

# ఇంగ్లాండ్ తీసుకెళ్లి నా ఇజ్జత్ తీశారు.

### గిల్, గంభీర్‌లపై టీమిండియా ప్లేయర్ సంచలన ఆరోపణలు..!




భారత క్రికెట్ జట్టులో అంతర్గత విభేదాలు మరోసారి రచ్చకెక్కాయి. ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో తనను సరిగ్గా వాడుకోలేదని, కెప్టెన్ శుభ్‌మన్ గిల్, కోచ్ గౌతమ్ గంభీర్ వ్యూహాల వల్లే తనకు అన్యాయం జరిగిందని ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో, క్రికెట్ వర్గాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి

**నన్ను తక్కువ అంచనా వేశారు: శార్దూల్ ఆవేదన..**

ఇటీవల ముగిసిన అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో లీడ్స్, మాంచెస్టర్ టెస్ట్ మ్యాచ్‌లలో మాత్రమే శార్దూల్ ఠాకూర్‌కు అవకాశం దక్కింది. అయితే, ఈ రెండు మ్యాచ్‌లలోనూ ఇతర బౌలర్లతో పోలిస్తే అతనికి చాలా తక్కువ ఓవర్లు ఇచ్చారు. కేవలం 27 ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేసే అవకాశం కల్పించడంపై శార్దూల్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. డొమెస్టిక్ క్రికెట్‌లో ముంబై తరపున 9 మ్యాచ్‌ల్లో 35 వికెట్లు తీసి మంచి ఫామ్‌లో ఉన్నప్పటికీ, జట్టు మేనేజ్‌మెంట్ తనపై నమ్మకం ఉంచకపోవడం తనను ఎంతో బాధించిందని ఒక కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా శార్దూల్ బహిరంగంగానే పెదవి విరిచాడు.

**ఆ నిర్ణయం మ్యాచ్ ఫలితాన్ని మార్చేసింది..!**

లీడ్స్ టెస్ట్ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ జట్టు 373 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగినప్పుడు, శార్దూల్ ఒకే ఓవర్లో ప్రమాదకరమైన బెన్ డకెట్, హ్యారీ బ్రూక్‌లను అవుట్ చేసి భారత్‌ను రేసులోకి తెచ్చాడు. కానీ, ఆ వెంటనే అతన్ని బౌలింగ్ దాడి నుండి తప్పించడంపై శార్దూల్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాడు. "ఆ సమయంలో నాకు మరికొన్ని ఓవర్లు ఇచ్చి ఉంటే, ఖచ్చితంగా మరో వికెట్ తీసేవాడిని. అది మ్యాచ్ ఫలితాన్ని మార్చేసేది. కానీ నన్ను ఆపడం వల్ల ఇంగ్లాండ్‌పై ఒత్తిడి తగ్గింది" అని శార్దూల్ ఆరోపించాడు. కెప్టెన్ గిల్, కోచ్ గంభీర్ తీసుకున్న ఈ నిర్ణయాలు జట్టు ఓటమికి, సిరీస్ 2-2తో డ్రా కావడానికి దారితీశాయని పరోక్షంగా నిందించాడు.

**ఆఫ్ఘనిస్తాన్ టెస్ట్‌కు దూరం.. భవిష్యత్తుపై నీలినీడలు..**

ఈ వివాదాస్పద సిరీస్ తర్వాత శార్దూల్ ఠాకూర్‌ను సెలెక్టర్లు పూర్తిగా పక్కన పెట్టారు. ముల్లాన్‌పూర్‌లో జరిగిన ఆఫ్ఘనిస్తాన్‌తో ఏకైక టెస్ట్ మ్యాచ్‌కు అతనికి చోటు దక్కలేదు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లోనూ తీవ్ర పోటీ ఉండటంతో శార్దూల్ భవిష్యత్తు ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. అయితే, జట్టులో తలెత్తిన ఈ అంతర్గత విభేదాలపై స్పందించిన శార్దూల్, తాను నేరుగా కెప్టెన్‌తో గానీ, కోచ్‌తో గానీ మాట్లాడలేదని, ఆటగాడిగా తనకు ఇచ్చిన బాధ్యతను మాత్రమే నిర్వర్తించానని స్పష్టం చేశాడు.

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక




# రాజకీయాల్లోకి త్రిష ఎంట్రీ?

### తిరుచ్చి ఉపఎన్నికపై తమిళనాట జోరుగా ప్రచారం

కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష పేరు మరోసారి తమిళనాడు రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఆమె త్వరలో రాజకీయాల్లోకి అడుగుపెడతారా? తిరుచ్చి ఉపఎన్నికలో అధికార పార్టీ తరపున బరిలో నిలుస్తారా? అనే చర్చలు రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఈ ప్రచారానికి ప్రధాన కారణం హీరో, కొరియోగ్రాఫర్ రాఘవ లారెన్స్ తీసుకున్న నిర్ణయమే. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ రెండు నియోజకవర్గాల నుంచి పోటీ చేసి రెండింట్లోనూ విజయం సాధించారు. అనంతరం తిరుచ్చి స్థానానికి రాజీనామా చేయడంతో అక్కడ ఉపఎన్నిక అనివార్యమైంది.మొదట ఈ స్థానంలో రాఘవ లారెన్స్ పోటీ చేసే అవకాశాలు ఉన్నాయని విస్తృతంగా ప్రచారం జరిగింది. ఆయన కూడా రాజకీయాల్లోకి రావాలనే ఆసక్తి చూపినట్లు వార్తలు వచ్చాయి. అయితే చివరి నిమిషంలో ఆయన పోటీ నుంచి తప్పుకోవడంతో ఇప్పుడు తిరుచ్చి అభ్యర్థి ఎవరనే అంశం చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో త్రిష పేరు తెరపైకి వచ్చింది. విజయ్‌కు సన్నిహితురాలిగా పేరున్న త్రిషను రాజకీయాల్లోకి తీసుకురావాలనే ఆలోచన ఉందా? ఆమె ఉపఎన్నికలో పోటీ చేసే అవకాశం ఉందా? అనే ఊహాగానాలు తమిళ రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. అయితే ఈ విషయంపై ఇప్పటివరకు త్రిష గానీ, ముఖ్యమంత్రి విజయ్ గానీ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. దీంతో ప్రస్తుతం జరుగుతున్న ప్రచారం అంతా ఊహాగానాలకే పరిమితమైంది. అయినప్పటికీ త్రిష రాజకీయ అరంగేట్రంపై తమిళనాట ఆసక్తికర చర్చ కొనసాగుతోంది. అధికారిక ప్రకటన వస్తేనే ఈ వార్తలకు పూర్తి స్పష్టత రానుంది. ఇక సినిమాల విషయానికి వస్తే త్రిష ప్రస్తుతం సినిమాలతోను బిజీగా ఉంది. ఇటీవల కరుప్పు చిత్రంతో పెద్ద హిట్ కొట్టిన త్రిష ఇప్పుడు చిరంజీవి విశ్వంభర సినిమాతో సందడి చేసేందుకు సిద్ధమైంది. మరోవైపు పలు చిత్రాలకి సైన్ చేసింది. ఈ వయస్సులోను త్రిష వరుస అవకాశాలు అందిపుచ్చుకోవడం , అలానే మంచి హిట్స్ దక్కించుకోవడం అందరి దృష్టిని ఆకర్షిస్తుంది.

# దసరా బరిలో మెగాస్టార్..

### 'విశ్వంభర' విడుదల తేదీ ఖరారు!




మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ సోషియో-ఫాంటసీ అడ్వెంచర్ మూవీ 'విశ్వంభర' విడుదలపై ఎట్టకేలకు ఒక స్పష్టత వచ్చేసినట్లు తెలుస్తుంది. ఈ భారీ బడ్జెట్ విజువల్ వండర్ సినిమాను రాబోయే దసరా కానుకగా 2026, అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం సన్నాహాలు చేస్తుంది. ది వెయిట్ ఈజ్ ఓవర్! మెగాస్టార్ చిరంజీవి ఎపిక్ ఫాంటసీ 'విశ్వంభర' దసరా పండుగ కానుకగా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి వస్తోంది అంటూ పలువురు మీడియా, సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా పోస్ట్‌లు పెట్టడంతో దసరా రాబోతుండటం పక్కా అని తెలుస్తుంది.బ్లాక్‌బస్టర్ హిట్ 'బింబిసార' చిత్ర దర్శకుడు వశిష్ట ఈ సినిమాను ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తుండగా, ప్రముఖ నిర్మాణ సంస్థ యువి క్రియేషన్స్ అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతాన్ని అందిస్తున్నారు. గతంలోనే ఈ సినిమా షూటింగ్ పూర్తయినప్పటికీ, అత్యుత్తమ అవుట్‌పుట్ కోసం భారీ విజువల్ ఎఫెక్ట్స్ (ఎఫెశ) మరియు గ్రాఫిక్స్ పనులపై చిత్రయూనిట్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. 'అంజి', 'జగదేకవీరుడు అతిలోకసుందరి' చిత్రాల తర్వాత చిరంజీవి నుండి వస్తున్న పూర్తి స్థాయి సోషియో-ఫాంటసీ సినిమా కావడంతో ఈ దసరాకు బాక్సాఫీస్ వద్ద మెగాస్టార్ సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని అభిమానులు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు

# ఈ రెండు పనులు చేస్తే ఏజ్ అస్సలు కనిపించదు..

### ఫిట్నెస్ సీక్రెట్ చెప్పిన హీరోయిన్ లయ..

సినీ నటి లయ ఒకప్పుడు కథానాయికగా మంచి గుర్తింపు తెచ్చుకుంది. కెరీర్ మంచి ఫాంలో ఉన్నప్పుడే పెళ్లి చేసుకుని సినిమాలకు విరామం ఇచ్చింది. అయితే ఇటీవలే సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసింది. ఇదిలా ఉంటే.. తన వయస్సు కనిపించకుండా, నిత్యం చురుకుగా, ఫిట్‌గా ఉండటానికి గల రహస్యాలను ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పంచుకున్నారు. కేవలం నటీనటులు మాత్రమే కాకుండా, ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని ఆమె చెప్పుకొచ్చారు. ఫిట్‌నెస్ అనేది కేవలం అందం కోసం కాదని, ఆరోగ్యంగా ఉండటానికి, వ్యాధులను దూరం చేసుకోవడానికి అత్యవసరమని లయ చెప్పారు. పెళ్లి తర్వాత, పిల్లలు పుట్టాక చాలా మంది మహిళలు తమ శరీరంపై శ్రద్ధ వహించడం మానేస్తారని లయ అన్నారు. ఒకానొక సమయంలో తాను కూడా "నా పని అయిపోయింది, నన్ను ఎవరు చూస్తారులే" అని భావించానని, కొత్త బట్టలు కూడా కొనుక్కోలేదని ఆమె గుర్తు చేసుకున్నారు. అయితే, కాలక్రమేణా వయస్సు కేవలం ఒక సంఖ్య మాత్రమేనని, మనం ఎప్పుడూ ఫిట్‌గా ఉండాలని ఆమె గ్రహించారు. "మనము ఫిట్‌నెస్ లేకపోతే డిసీజెస్ ఇంకా ఫాస్ట్ గా వస్తాయి, ఎటాక్ అవుతాయి, ఓల్డ్ ఏజ్ ఎక్కువ ఫాస్ట్ గా వస్తుంది" అని ఆమె హెచ్చరించారు. శారీరకంగా చురుకుగా ఉండటం వల్ల వృద్ధాప్యాన్ని కొంత కాలం పాటు వాయిదా వేయవచ్చని ఆమె అన్నారు. జిమ్‌కు వెళ్లి వ్యాయామాలు చేయడం కన్నా ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ కోసం డ్యాన్స్‌లు చేయడం తనకు మరింత ఆసక్తిని, ప్రేరణను ఇస్తుందని లయ తెలిపారు. జిమ్‌ను వాయిదా వేయడానికి వర్షం, ఎండ, పిల్లలు వంటి అనేక సాకులు వెతుకుతానని, కానీ రీల్స్ విషయంలో అలా ఉండదని ఆమె సరదాగా చెప్పారు. లయస్ డ్యాన్స్ అకాడమీ పేరుతో డ్యాన్స్ స్కూల్ నడుపుతున్న లయ, తన విద్యార్థులతో కలిసి ఈ రీల్స్‌ను రూపొందిస్తారు. ఈ విద్యార్థులు ఇప్పుడు ఆమెకు సన్నిహితులైన స్నేహితులుగా మారారు. వీరంతా రెండు గంటల దూరంలో ఉన్నప్పటికీ, ఒకే రకమైన సానుకూల ఆలోచనలు కలిగి ఉండటం వల్ల వారితో కలిసి డ్యాన్స్ చేయడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని లయ వెల్లడించారు. ఒకరినొకరు ప్రోత్సహించుకుంటూ, సరదాగా గడుపుతూ, వారం రోజుల పని ఒత్తిడిని వీకెండ్‌లో ఇలాంటి కార్యకలాపాలతో తొలగించుకుంటామని ఆమె తెలిపారు. ఇది అలసటను ఇవ్వకుండా, మళ్లీ వారం మొత్తం పనిచేయడానికి అవసరమైన శక్తిని, ఉత్సాహాన్ని నింపుతుందని ఆమె అన్నారు. లయ కేవలం మహిళలకే కాకుండా పురుషులకు కూడా ఇదే సందేశం ఇచ్చారు. 40 ఏళ్లు రాగానే "ఇంకేముందిలే, అయిపోయింది" అని భావించి, ఆరోగ్యంపై శ్రద్ధ వదిలేసే పురుషులు చాలా మంది ఉన్నారని ఆమె అన్నారు. అయితే, ప్రతి ఒక్కరూ బిజీగా ఉన్నప్పటికీ, తమ ఆరోగ్యం కోసం సమయం కేటాయించడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, వ్యాయామం చేయడం అవసరమని లయ చెప్పారు. "ఈట్ హెల్తీ అండ్ వర్కౌట్ చేసుకుంటే, మనము యాక్టివ్ గా ఉంటే, ఎప్పుడు కొంచెం మనము ఇంకా యంగ్ గా కనిపిస్తాం. అండ్ హ్యాపీగా ఉండాలి" అని ఆమె సూచించారు.



# గ్యాంగ్‌స్టర్‌గా లోకేష్ కనగరాజ్ ఎంట్రీ..


### 'డీసీ' రిలీజ్ డేట్ ఫిక్స్




దర్శకుడిగా వరుస బ్లాక్‌బస్టర్‌లతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న లోకేష్ కనగరాజ్ ఇప్పుడు హీరోగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆయన ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా 'డీసీ (ణజ)' విడుదల తేదీని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ భారీ బడ్జెట్ చిత్రం జులై 31న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. తమిళంతో పాటు తెలుగు, హిందీ భాషల్లోనూ ఈ సినిమాను ఒకేసారి రిలీజ్ చేయనున్నారు. రిలీజ్ డేట్ ప్రకటన సందర్భంగా విడుదల చేసిన కొత్త పోస్టర్ సోషల్ మీడియాలో మంచి స్పందన అందుకుంటోంది.పోస్టర్‌లో ప్రధాన పాత్రల లుక్స్ సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతున్నాయి. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌లో రా అండ్ రస్టిక్ గ్యాంగ్‌స్టర్ ప్రపంచాన్ని, హై వోల్టేజ్ యాక్షన్‌ను దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్ తనదైన శైలిలో ఆవిష్కరించిన తీరు ప్రేక్షకులను ఆకట్టుకుంది. 'డీసీ' అనే టైటిల్ వెనుక కూడా ఆసక్తికరమైన అంశం ఉంది. కథలోని రెండు ప్రధాన పాత్రలైన దేవదాస్ మరియు చంద్ర పేర్లలోని తొలి అక్షరాలతో ఈ టైటిల్‌ను రూపొందించారు. ఈ ఇద్దరి మధ్య జరిగే గ్యాంగ్‌స్టర్ పోరాటమే సినిమా ప్రధాన కథాంశంగా ఉండనుంది. 'కెప్టెన్ మిల్లర్', 'రాకీ' వంటి చిత్రాలతో గుర్తింపు పొందిన దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్ ఈ చిత్రాన్ని తన ప్రత్యేక డార్క్ విజువల్ స్టైల్‌తో తెరకెక్కించినట్లు తెలుస్తోంది. అరుణ్ రంజన్ అందించిన స్క్రీన్‌ప్లే సినిమాకు మరో ప్రధాన బలంగా నిలుస్తుందని చిత్ర బృందం చెబుతోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ నటి వామికా గబ్బి కథానాయికగా నటిస్తోంది. ఓటీటీతో పాటు దక్షిణాది చిత్రాల్లోనూ వరుస అవకాశాలు అందుకుంటున్న ఆమెకు 'డీసీ' కీలక చిత్రం కానుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. లోకేష్ కనగరాజ్ రగ్గడ్ లుక్, వామికా గబ్బి నటన సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. సినిమాకు సంగీతాన్ని రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ అందిస్తున్నారు. గతంలో లోకేష్ దర్శకత్వంలో వచ్చిన 'విక్రమ్', 'లియో' చిత్రాలకు అనిరుధ్ అందించిన సంగీతం విశేష ఆదరణ పొందింది. ఇప్పుడు హీరోగా లోకేష్ నటిస్తున్న తొలి చిత్రానికి కూడా ఆయన అందిస్తున్న బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాను మరో స్థాయికి తీసుకెళుతుందనే అంచనాలు ఉన్నాయి. భారీ నిర్మాణ విలువలతో సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం జులై 31న ప్రేక్షకుల ముందుకు రానుండగా, లోకేష్ కనగరాజ్ హీరోగా ఎలాంటి విజయాన్ని అందుకుంటారనే ఆసక్తి సినీ అభిమానుల్లో నెలకొంది.

# 'లెనిన్' అంటే కమ్యూనిజం కాదు..

### టైటిల్ వెనుక ఉన్న అసలు కథ వెల్లడించిన అఖిల్!




అక్కినేని అఖిల్ కథానాయకుడిగా నటిస్తున్న సరికొత్త రస్టిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'లెనిన్' చిత్రం జూలై 10న అత్యంత భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అయితే ఈ సినిమా టైటిల్ అనౌన్స్ చేసినప్పటి నుంచి ప్రేక్షకుల్లో తీవ్ర ఆసక్తితో పాటు పలు రకాల అనుమానాలు వ్యక్తమవుతున్న సంగతి తెలిసిందే. 'లెనిన్' అనే పేరు వినగానే ఇది రాజకీయ నేపథ్యమున్న సినిమానో లేదా కమ్యూనిజం సిద్ధాంతాల గురించిన కథో అయి ఉంటుందని సినీ వర్గాల్లో గట్టి ప్రచారం సాగింది. అయితే తాజాగా ఈ టైటిల్ వెనుక ఉన్న అసలు రహస్యాన్ని హీరో అఖిల్ స్వయంగా వెల్లడించి అందరి అనుమానాలకు పూర్తి క్లారిటీ ఇచ్చారు. ఈ సినిమా టైటిల్‌కు ఎలాంటి పొలిటికల్ కనెక్టివిటీ లేదని, ఇది పూర్తిగా ఒక కల్పిత కథ ఆధారంగా తెరకెక్కిన చిత్రమని అఖిల్ స్పష్టం చేశారు. దర్శకుడు నందు గారి స్వగ్రామమైన రాయలసీమ ప్రాంతానికి తాను వెళ్ళినప్పుడు అక్కడ 'లెనిన్ బాబు' అనే ఒక వ్యక్తిని కలిశానని, ఆ ప్రాంతంలో కమ్యూనిస్ట్ మూలాలు లేదా ఆ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులైన కుటుంబాలు తమ పిల్లలకు లెనిన్, స్టాలిన్ వంటి పేర్లు పెట్టుకోవడం చాలా సాధారణమని ఆయన వివరించారు. అలా రాయలసీమలో ఇది చాలా కామన్ పేరుగా మారిపోయిందని అఖిల్ పేర్కొన్నారు.దర్శకుడు నందుకు ఈ పేరు పట్ల ఉన్న ప్రత్యేక ఇష్టం, గౌరవంతోనే ఈ టైటిల్‌ను ఎంచుకున్నట్లు అఖిల్ తెలిపారు. కథ ప్రకారం సమాజంలో ఒక బలమైన శక్తిగా ఎదిగి, సహజ సిద్ధమైన నాయకత్వ లక్షణాలతో ప్రజలను నడిపించే ఒక పవర్‌ఫుల్ కుర్రాడి పాత్రకు ఈ పేరు సరిపోతుందని భావించి 'లెనిన్' అని ఫిక్స్ చేశారు. ఈ పేరు కేవలం కమ్యూనిజానికి మాత్రమే కాకుండా ఒక అద్భుతమైన లీడర్‌షిప్‌కు ప్రతీకగా నిలుస్తుందని చిత్ర బృందం నమ్ముతోంది. భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రం రాయలసీమ పల్లెటూరి నేపథ్యంలో సాగే ఇంటెన్స్ యాక్షన్ లవ్ డ్రామాగా రూపొందింది. అఖిల్ తన కెరీర్‌లోనే అత్యంత మాస్ లుక్‌లో, పక్కా సీమ యాసతో అలరించనున్నారు. మురళి కిషోర్ అబ్బూరి దర్శకత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన ఈ చిత్రంపై టాలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్నాయి. సరికొత్త కథాంశంతో, అఖిల్ సరికొత్త మేకోవర్‌తో రాబోతున్న ఈ పవర్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ జూలై 10న థియేటర్లలో సందడి చేయడానికి సర్వం సిద్ధమైంది.

Printed, Published and Owned by SITARALLA SRIRAMULU and Printed at M/s SRI DIVYA PRINTERS, Plot No. 33 & 34, 2nd Floor, Vasthu Colony, LB Nagar, Ranga Reddy, Telangana - 500074 and Published at H.No. 10-1-101/10, Bhagya Nagar Colony, Lingojiguda, Saroornagar, Ranga Reddy, Telangana - 500035. EDITOR: SITARALLA SRIRAMULU , RNI. No. TELTEL/2015/62524. Cell: 9966443465